
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక    epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 231 | శుక్రవారం 10-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-


## కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

### ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి



హైదరాబాద్ /సామాజిక తెలంగాణ బ్యూరో/ఏప్రిల్ 09

కేబుల్ టీవీ న్యూస్ ఛానల్ లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జర్నలిస్టుల పెద్దన్న విరహత్ అలీ ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి ని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో కలసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విరహతలన్న కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి సాధక బాధలను ప్రెస్ అకాడమీ చైర్మన్ కి వివరించారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానల్ జేఏసీ కన్వీనర్లు బి నరసింహ చారి డా పొదిల వెంకట్ విద్యాసాగర్ పాషా మహేష్ కుమార్ ఉపాధ్యాయ రంజిత్ జర్నలిస్టులు వార్తల సేకరణలో పడుతున్న ఇబ్బందులను ఛానల్ ప్రసారమవుతున్న నెట్వర్క్ ఆపరేటర్ల నుండి వస్తున్న ఆర్థిక ఇబ్బందులను ఆయనకు వివరించారు. రాష్ట్రస్థాయిలో 12 మందికి జిల్లా స్థాయిలో నలుగురికి చొప్పున పాత పద్ధతితోనే విలేకరులకు అక్రిడేషన్స్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డిని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి సమాచార శాఖ మంత్రి ముఖ్య మంత్రితో ఈ విషయంపై చర్చించి మీకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని జెఎసి నాయకులు తెలిపారు.

# పోలింగ్ ప్రశాంతం


### వేరువేరు చోట్ల ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

- పుదుచ్చేరిలో 86శాతం..
- అసోంలో 84.42శాతం..
- కేరళలో 77.45శాతం
- అసోంలో ఘర్షణలు : 30మందికి గాయాలు, ఏడుగురు అరెస్టు
- అసోంలో పోలింగ్ బూత్‌లో వీడియో : ఎఫ్ఐఆర్ నమోదు


న్యూఢిల్లీ

కేరళం, అసోం రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో చెదురుమదురు ఘటనలు మినహా గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మూడు చోట్లా భారీ సంఖ్యలోనే పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలో 86శాతం, అసోంలో 84.42శాతం, కేరళలో 77.45శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అస్సాంలో సాయంత్రం ఐదు గంటలకే పోలింగ్ ముగిసినా, కేరళ, పుదుచ్చేరిల్లో మాత్రం

-మిగతా 2 లో




## తుది ఒప్పందం వరకు ఇరాన్‌లోనే బలగాలు



- ఉల్లంఘనలు జరిగితే భారీ దాడులు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక

న్యూఢిల్లీ,

కాల్పుల విరమణపై తుది ఒప్పందం కుదిరి అది పూర్తిగా అమలు జరిగే వరకు ఇరాన్ లోపల, చుట్టూ అమెరికా సైనిక బలగాల మోహరింపు కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. పశ్చిమాసియాలో కాల్పుల విరమణ పరిస్థితులు సంక్లిష్టంగా ఉన్న నేపథ్యంలో ఇరాన్‌పై ఒత్తిడిని కొనసాగించాలని ట్రంప్ భావిస్తున్నట్లు ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. ఇప్పటికే గణనీయంగా బలహీనపడిన శత్రువును ఎదుర్కొనడానికి, నాశనం చేయడానికి అవసరమైన అదనపు మందుగుండు సామగ్రి, ఆయుధాలు, అన్ని అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది ఒప్పందం కుదిరి, పూర్తిగా అమలయ్యే వరకు ఇరాన్‌లోపల, దాని పరిసర ప్రాంతాలలోనే ఉంటాయి అని ట్రూత్ సోషల్‌లో ట్రంప్ తెలిపారు.అవగాహన ఉల్లంఘన తీవ్ర సైనిక ప్రతిస్పందనకు దారితీయగలదని ఆయన హెచ్చరించారు. ఏ కారణం చేతనైనా దీన్ని పాటించకపోతే అప్పుడు కాల్పులు మొదలవుతాయని, మునుపెన్నడూ ఎవరూ చూడనంత శక్తివంతమైనవిగా ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. అమెరికా కీలక లక్ష్యాలను పునరుద్ఘాటిస్తూ ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదని, హొర్ముజ్ జలసంధి తెరిచి, సురక్షితంగా ఉండాలని ఆయన తెలిపారు.

## కాళేశ్వరం మరమ్మతులు వెంటనే చేపట్టండి



- మూడు బ్యారేజీలను వినియోగంలోకి తేవాలి
- పనుల పర్యవేక్షణకు మేడిగడ్డ వద్ద బేస్ క్యాంప్ ఏర్పాటు
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

కాళేశ్వరంలోని మూడు బ్యారేజీలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మరమ్మతులకు సంబంధించిన ఏజెన్సీలన్నింటినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్)

-మిగతా 2 లో

## జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడటం బాధాకరం

- ఢిల్లీ నాయకత్వం స్పందిస్తే బాగుండేది..
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్,

సీనియర్ నేత, మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి పార్టీ వీడటంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ నాయకుడు పార్టీని వీడటం బాధాకరమని తెలిపారు. సోనియా, రాహుల్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి విధేయుడైన జీవన్‌రెడ్డి విషయంలో ఇలా జరగడం పార్టీకి మంచిదికాదని అభిప్రాయపడ్డారు.అంతర్గతంగా ఏం

-మిగతా 2 లో

## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



ఖమ్మం

కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.

-మిగతా 2 లో






## ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాల్సిందే..

- కొన్ని వర్గాలనే అనుమతిస్తే హిందూమతానికి నష్టం
- సమాజంలో చీలికలు వస్తాయి
- సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- 1957 నాటి కేసులో తీర్పును ప్రస్తావించిన జస్టిస్ నాగరత్న



న్యూఢిల్లీ,

ఆలయాలు, మఠాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని, కొన్ని వర్గాలకే అనుమతి ఇచ్చి మరికొన్ని వర్గాలను నిరాకరించ టం వల్ల హిందూమతంపై ప్రతికూల ప్రభావం పడుతుందని, సమాజంలో చీలికలు వస్తాయని సుప్రీంకోర్టు పేర్కొంది. శబరిమలతోపాటు దేశంలోని కొన్ని ఆలయాల్లో మహిళలకు ప్రవేశంపై ఉన్న ఆంక్షలకు సంబంధించి దాఖలైన పిటిషన్ల మీద 9 మంది సభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణను గురువారం కొనసాగించింది. అయ్యప్ప సేవా సమాజం, నాయర్ సేవా సమాజం, క్షేత్ర సంరక్షణసమితి తరఫున సీనియ ర్ న్యాయవాది వైద్యనాథన్ వాదనలు వినిపిస్తూ.. కొన్నివర్గాల కోసం ఉన్న ఆలయాలు ఆ వర్గాలకే అనుమతి

-మిగతా 2 లో

### కాళేశ్వరం మరమ్మతులు
# వెంటనే చేపట్టండి

(మొదటి తరువాయి)



ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టేషన్లతో టీమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పనిలో సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజీని అధ్యయనం చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మేడిగడ్డ దగ్గర 500 బోరు బావులు తవ్వాల్సి ఉందనీ, ఇందుకోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఇందుకు కావాల్సిన యంత్రాలను సమకూర్చుకుని వీలైనంత త్వరగా పని పూర్తి చేయాలన్నారు. డిసెంబరు వరకు చేయాల్సిన పనులపై పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగడానికి వీలు లేదన్న ముఖ్యమంత్రి నిధుల విషయంలో ఇబ్బంది కల్గనివ్వమని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు ప్రారంభం అయ్యాక తాను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, సీఎం కార్యదర్శి మానిక్ రాజ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌ను
# వీడటం బాధాకరం

(మొదటి తరువాయి)



జరిగిందో ఏఐసీసీ స్థాయిలో పరిశీలిస్తే బాగుండేదని చెప్పుకొచ్చారు. జీవన్‌రెడ్డి విషయంలో ఢిల్లీ నాయకత్వం స్పందిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో ఎమ్మెల్యేలు, నాయకులు పార్టీలు మారడం ప్రస్తుత రాజకీయాల్లో సహజమేనని చెప్పారు. కానీ జీవన్‌రెడ్డి లాంటి నాయకుడు పార్టీ మారడానికి కారణాలను బహిరంగంగా మీడియాతో మాట్లాడలేమని, పార్టీ అంతర్గత సమావేశంలో దీనిపై తప్పక చర్చిస్తామని జగ్గారెడ్డి వెల్లడించారు.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

(మొదటి తరువాయి)



ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిర నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# పోలింగ్ ప్రశాంతం

(మొదటి తరువాయి)

ఆరుగంటల వరకు అనుమతించారు. ఆ సమయానికి క్యూలో వున్న వారికి టోకెన్లు ఇచ్చి ఓటు వేసేందుకు అనుమతిచ్చారు.

**కేరళలో**

కేరళలోని 140 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ సాఫీగా, సజావుగా సాగింది. 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 76శాతం పోలింగ్ నమోదు కాగా, ప్రస్తుత ఎన్నికల్లో అంతకంటే అధికంగానే నమోదైంది. ఈసారి కోయకోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, పలువురు మంత్రులు, నటులు సహా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలో జెన్‌జీ పోలింగ్ బూత్ అందరినీ ఆకట్టుకుంది. తొలిసారి ఓటు వేసిన వారు సెల్ఫీ దిగేందుకు వీలుగా ఏర్పాటు చేశారు. కాగా తొలిసారి ఓటు వేసిన వారందరికీ ఎన్నికల కమిషన్ 'స్వీట్ సర్‌ప్రైజ్' ఇచ్చింది. ప్రతి జిల్లాలో మొదటసారి ఓటు వేసిన 200మందికి హల్వా పంచింది.

ఎన్నికల అధికారి మృతి

అసోంలోని సోనిత్‌పూర్ జిల్లాలో ఎన్నికల అధికారి దేబెన్ హోరో (45) మరణించి వుండగా కనుగొన్నారు. ఆయన మరణానికి కారణమేంటో ఇంకా నిర్ధారించలేదు. నాడార్ నియోజకవర్గంలో రెండో పోలింగ్ అధికారిగా ఆయనను నియమించారు. గురువారం ఉదయం ఆయన మంచంపై స్పృహ లేకుండా పడి వుండగా చూశారు. వెంటనే అంబులెన్సులో ఆస్పత్రికి తీసుకెళ్ళినా ఫలితం లేకపోయింది. ఆయన మరణించారని అధికారులు తెలిపారు.

పోలింగ్‌బూత్‌లో వీడియో : ఎఫ్ఐఆర్ నమోదు

పోలింగ్ బూత్‌ల్లో ఫోన్లు నిషిద్ధం. కేంద్రంలోకి వెళ్ళేముందు ఫోన్లు, బ్యాగ్‌లు సహా అన్ని వస్తువులను ఇచ్చి లోపలకు వెళ్లాలని ఈసీ కూడా స్పష్టంగా పేర్కొంది. కానీ అస్సాంలోని కర్బి అనగ్లాంగ్ జిల్లా యంత్రాంగం గురువారం ఇందుకు సంబంధించి పోలీసు ఫిర్యాదు చేసింది. ఒక పోలింగ్ స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను చూపిస్తున్నట్లుగా వున్న వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిందని అధికారులు తెలిపారు. దిఫూ నియోజకవర్గంలోని పోలింగ్ స్టేషన్‌లో తీసిన వీడియోగా భావిస్తున్నారు. వెంటనే దీనిపై విచారణకు ఆదేశించామని చెప్పారు. ప్రజా ప్రాతినిధ్యచట్టంలోని పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదు చేశారు.

పుదుచ్చేరిలో

పుదుచ్చేరిలోని 30 అసెంబ్లీ స్థానాల్లోనూ భారీగా పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలో ఇంత భారీ స్థాయిలో (86శాతం) ఓటింగ్ నమోదవడం 2006 తర్వాత ఇదే తొలిసారి. వీవీప్యాట్ యంత్రంలోని బ్యాటరీ నుంచి పొగ వస్తుండడంతో కరైకల్‌లో ఒక పోలింగ్ బూత్‌లో కాసేపు పోలింగ్ ఆగింది. ఆ బ్యాటరీని మార్చి కొత్తది పెట్టిన తర్వాత పోలింగ్‌ను పునరుద్ధరించారు.

వామపక్ష సంఘటనకు మళ్ళీ అధికారం

రాష్ట్రంలో వామపక్ష సంఘటన తిరిగి అధికారంలోకి వస్తుందని సీపీఐ కేరళం రాష్ట్ర కార్యదర్శి వినయ్ విశ్వం పేర్కొన్నారు. వట్టియురకవులో తన ఓటు హక్కు వినియోగిం చుకున్న తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను స్పష్టంగా అర్థం చేసుకున్న ప్రజలు తమ నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, దేశ సార్వభౌమాధికారం వంటి కీలకమైన స్తంభాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి ఆందోళనలే ఓటర్ల అభిప్రాయాలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. దేశంలో, అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ అనిశ్చితులను ప్రస్తావిస్తూ, యుద్ధ మేఘాల నడుమే ప్రజలు ఓటు వేసారన్నారు. వామపక్షాలే విశ్వసనీయమైన ప్రత్యామ్నాయమని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు ఇచ్చే శుష్క వాగ్దానాలు కాకుండా నిరుపేదలకు ఆశ, భద్రత కల్పించేది వామపక్షాలేనని అన్నారు.

# ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాల్సిందే..

(మొదటి తరువాయి)

ఇస్తాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ నాగరత్న స్పందిస్తూ.. 'ఏ ఆలయంలోనైనా, మఠంలోనైనా ఏదో ఒక వర్గానికే అనుమతి ఉందని, ఇతరులకు లేదని, ఇది ఆ ఆల యం, మఠం సం ప్రదాయంలో భాగమ ని ఎవరైనా చెబితే అది హిందూ మతానికి మంచిది కాదు. అనుమతి ఉన్న ఆ ప్రత్యేక వర్గానికి కూడా ఇది నష్టదాయకంగా పరిణమిస్తుంది' అని తెలిపారు. 1957లో 'వెంకటరమణ దేవరు, మైసూరు రాష్ట్రం' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ నాగరత్న ప్రస్తావించారు. కర్ణాటకలోని వెంకటరమణ దేవరు ఆలయంలోకి గౌడ సారస్వత బ్రాహ్మణులకు తప్ప ఇతరులెవరికీ అనుమతి ఉండేది కాదు. ఈ ఆచారాన్ని సుప్రీంకోర్టు పక్కనపెట్టి హిందువులు అందరికీ ప్రవేశం కల్పిస్తూ నాడు తీర్పు చెప్పింది. దీనిని గుర్తు చేస్తూ, ఆలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉండాలని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. ఈ అభిప్రాయంతో జస్టిస్ అరవింద్‌కుమార్ ఏకీభవించారు.

స్త్రీ దేవతలకు మగవాళ్లు భక్తులు..

కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు కొనసాగించారు. దేశంలో కొన్ని




ఆలయాల్లో మహిళలకు ప్రవేశం లేనట్లుగానే.. మరికొన్ని ఆలయాల్లో పురుషులకు కూడా ప్రవేశం ఉండదని, ఉన్నా కూడా ఆంక్షలతో కూడిన అనుమతి మాత్రమే ఉంటుందని.. ఇవన్నీ విశ్వాసాలు, ఆచారాల్లో భాగమేగానీ.. లింగ వివక్షకు సంబంధించినవి కావన్నారు. అందువల్లే, ఈ అంశం న్యాయసమీక్ష కిందికి రాదని స్పష్టం చేశారు. పురుషులను అనుమతించని, ఆంక్షలతో మాత్రమే అనుమతించే ఆలయాల గురించి చెబుతూ.. కేరళలోని అట్టుకల్ భగవతి, చక్కులతుకవు, కొట్టన్‌కులంగర శ్రీదేవి ఆలయాలు, పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయం, కన్యాకుమారిలోని భాగవతి అమ్మన్ ఆలయం, బిహార్ ముజఫర్‌పూర్‌లోని మాతా ఆలయం, అసోంలోని కామరూప కామాఖ్య ఆలయాల్లో అమలవుతున్న సంప్రదాయాలను వివరించారు. హిందూమతం మహిళలకు పురుషులతో సమానస్థాయి మాత్ర మే కాదు.. అంతకంటే గౌరవనీయమైన స్థానం ఇచ్చిందని, చారిత్రకపూర్వ కాలం నుంచి కూడా స్త్రీత్వాన్ని పూజించే సంప్రదాయం ఉందని తెలిపారు. స్త్రీ దేవతల్ని పూజించి, వారికి పురుషులు కూడా భక్తులుగా మారే సంప్రదాయం హిందూమతంలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. ఈ కేసులో విచారణను సుప్రీంకోర్టు కొనసాగించనుంది.

# నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు..

- హార్ముజ్‌లోని భారత నావికులకు కేంద్రం అడ్వయిజరీ

హార్మూజ్ జలసంధి లో చిక్కుకుపోయిన భారత నావికులకు కేంద్రం అత్యవసర అడ్వయిజరీ జారీచేసింది. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా నౌకల నుంచి బయటకు రావద్దని సూచించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఒక ప్రకటన విడుదలచేసింది. భద్రతాకారణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నది. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని సూచించింది. ఎప్పటికప్పుడు భారత రాయబార




కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. నౌకలలో ఉన్న నావికులు వాటిలోనే ఉండాలని పేర్కొన్నది. అప్రమత్తంగా ఉంటూ.. అధికారులు జారీచేసే సూచనలను పాటించాలని కోరింది. కంపెనీ ప్రతినిధులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సూచించింది. దాదాపు 40 రోజుల భీకర దాడుల తర్వాత ఇరాన్-అమెరికా మధ్య రెండు రోజుల క్రితం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తొలగిపోలేదు. అయితే ఇంతలో లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేయడం మరోసారి ఉద్రిక్తతలకు దారితీసింది. దీనిపై ఆగ్రహం వ్యక్తంచేసిన ఇరాన్ హర్మూజ్‌ను మరోసారి మూసివేసింది. దాంతో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తంగా తయారైంది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ భారత నావికులకు అడ్వయిజరీ జారీచేసింది.

# పాక్ వల్లే లెబనాన్‌పై అయోమయం!

- ఇరాన్‌కు ఒకలా, అమెరికాకు మరోలా ఒప్పంద అంశాలు

**న్యూఢిల్లీ**

పాకిస్థాన్‌కు విజయోత్సవ రోజు. ఎందుకంటే అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడం ద్వారా ఎన్నో ఏండ్ల తర్వాత అతిపెద్ద దౌత్య విజయాన్ని పాక్ సాధించింది. అయితే ఆ ఆనందం పాక్‌కు ఎంతోసేపు నిలవలేదు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడి జరపడంతో కాల్పుల విరమణ ఒప్పందం ఆదిలోనే నీరుగారిపోయింది. ఇరాన్ మిత్రదేశమైన లెబనాన్‌పై జరిగిన ఈ దాడి కారణంగా వందలాది మంది మరణించారు. ఇప్పుడు గందరగోళమంతా కాల్పుల విరమణ ఒప్పందంలో లెబనాన్ భాగమా కాదా అన్నదే. ఉభయ పక్షాలకు ఒప్పందాన్ని వివరించే బాధ్యత వహించిన పాకిస్థాన్ ఇప్పుడు ఈ దుమారానికి కేంద్రబిందువుగా మారింది. మార్చి 2 నుంచి ఇజ్రాయెల్ దాడులను ఎదుర్కొంటున్న



లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందంలో ఎన్నడూ భాగం కాదని అమెరికా, ఇజ్రాయెల్ చెబుతున్నాయి. అయితే ఇరాన్ మాత్రం బుధవారం అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ గురించి పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ ప్రకటన చేస్తూ లెబనాన్‌తోసహా అంతటా ఇది వర్తిస్తుందని స్పష్టంగా ప్రకటించారని వాదిస్తున్నది. ఇరాన్, అమెరికా తమ మిత్రదేశాలతో కలిసి లెబనాన్, ఇతర ప్రాంతాలతో సహా అన్ని చోట్ల తక్షణమే కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది అని షరీఫ్ బుధవారం ట్వీట్ చేశారు. నిమిషాల వ్యవధిలోనే దీన్ని ఇజ్రాయెల్ స్వాగతిస్తూ అయితే లెబనాన్ ఇందులో భాగం కాదని స్పష్టం చేసింది. అంతేగాక గంటల్లోనే లెబనాన్‌పై భీకరం దాడులు చేసింది.

# సికింద్రాబాద్ డిసిసి జనరల్ సెక్రటరీగా
# యువనేత ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్

ఏప్రిల్ 9 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)
కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి యువ నేతలకు పదవులు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని మరోసారి నిరూపించింది బుధవారం గాంధీభవన్లో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టిపిసిసి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సికింద్రాబాద్ డిసిసి ప్రెసిడెంట్ తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ఏఐసీసీ నెంబర్ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ ఆధ్వర్యంలో డిసిసి కమిటీని నిర్వహించారు ఈ కమిటీలో సికింద్రాబాద్ డిసిసి జనరల్ సెక్రటరీగా యువనేత ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ ను ఎన్నిక చేశారు



దీనికి సంబంధించిన అధికారిక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా టిపిసిసి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా యువ నేత సికింద్రాబాద్ డిసిసి జనరల్ సెక్రెటరీగా ఎన్నికైనందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు సనత్ నగర్ నియోజకవర్గానికి ఎప్పుడు అందుబాటులో ఉంటూ గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను వివరించాలని పార్టీనీ మరింత బలోపేతం చేయాలని ముందు ముందు మరెన్నో పదవులను పొందాలని ఆకాంక్షించారు పార్టీకి కష్టపడి పని చేస్తానని పార్టీ అగ్ర నేతలు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని సికింద్రాబాద్ డిసిసి జనరల్ సెక్రెటరీ ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ అన్నారు అగ్ర నేతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# పోటో ఫన్ సంస్థ
# ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
చలి వేంద్రం ప్రారంభోత్సవంకు టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం!! అన్ని దానాల కన్నా...మంచినీళ్ల దానం గొప్పదిఅంటారు పెద్దలు...అదే సూక్తిని మాటల్లో కాదు చేతల్లో ఆచరించి నిరూపణ చేసి చూపించారు,మెదక్ జిల్లా టేక్మాల్ పట్టణం చెందిన ఫోటో ఫన్ ఫ్లెక్సీ సంస్థల అధినేత షేక్ మజ్జాహర్. ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన షేక్ మజ్జాహర్,షేక్ బాబా,షేక్ అషీఫ్ తమ్ముడుల సొంత కష్టరిజీతంతో ప్రతీ ఏటా టేక్మాల్ బస్ స్టాండ్ సమీపంలో ఫోటోఫన్ స్టేషనరీ జిరాక్స్ స్టూడియో, పక్కన చలి వేంద్రం ఏర్పాటుచేసి ఇతరులకు ఈ ముగ్గురు అన్నదమ్ములు ఆదర్శంగా నిలుస్తారని చెప్పుక వచ్చు వేసవి తీవ్రమైన ఎండలు మండుతుడటంతో ఈ నెల 9వ తేదీన గురువారం మద్యాహ్నం 1:00 గంటలకు చలి వేంద్రం ఏర్పాటు చేశారు మండల కేంద్రమైన టేక్మాల్ కు వివిధ పనుల మీద వచ్చే ప్రజలు,వివిధ పాఠశాలల విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలి వేంద్రం ఎంతగానో దోహద పడుతున్నాదని పలువురు మజ్జాహర్,బాబా, ఆసీస్ లను అభినందిస్తున్నారు ,కార్యక్రమంలో టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ






అధ్యక్షులు నిమ్మ రమేష్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బత్తుల వీరన్న , మెదక్ జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి ఆశల సాగర్, మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, టౌన్ ప్రెసిడెంట్ భక్తుల కిషోర్ , మాజీ ఎంపీటీసీ కమ్మరి సిద్దయ్య , వార్డ్ మెంబర్ శివయ్య , మాజీ ఉపసర్పంచ్ శివయ్య, కెసి రెడ్డి , సాకలి యాదయ్య, యాదన్న, సోలాపూర్ రాజు, ధనంజయ, కొత్త అరవింద్, తదితరులు పాల్గొన్నారు

## భారత క్రికెట్ జట్టులో యూనివర్సల్ విద్యార్థులుఅండర్ 14 విభాగంలో స్థానం

-అభినందించిన కరస్పాండెంట్
టీకే ప్రసన్నన్ మరియు అధ్యాపకులు.



తల్లాడ ఏప్రిల్ 09,సామాజిక తెలంగాణ న్యూస్ ..
మే నెలలో శ్రీలంకలో జరగబోయే అండర్ 14 టెన్నిస్ బాల్,క్రికెట్ ద్వైపాక్షి సిరీస్ కు యూనివర్సల్ విద్యాలయ 8వ తరగతి విద్యార్థులు చెరుకూరి నాగసాయి శశిధర్,అనుమోలు జ్ఞానేశ్వర్ లు ఎంపికయ్యారు.ఇటీవల బెంగళూరు,హైదరాబాదులో జరిగినటువంటి జాతీయ స్థాయి టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనబరిచి భారత జట్టులో స్థానం సంపాదించారు. వారు ప్రతిభ గుర్తించిన టెన్నిస్ బాల్ జాతీయస్థాయి క్రికెట్ అసోసియేషన్ కమిటీ బుధవారం రాత్రి 15 మంది సభ్యులతో ప్రకటించిన భారత జట్టులో చోటు కల్పించారు.అలాగే ఎనిమిదవ తరగతి చెందిన మరో విద్యార్థి ఇజ్జగాని వెంకటేశ్వరరావు .వచ్చే నెలలో జమ్మూ, కాశ్మీర్లో జరగబోయే ఆరో నేషనల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కి ఎంపికయ్యడం జరిగింది. ఎంపిక అయిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ టి.కే ప్రసన్, డైరెక్టర్ మరీ సోఫియ ,పీఇటీ అండ్ క్రికెట్ కోచ్ కే. నాగేశ్వరరావు మరియు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న సర్పంచ్ మమత నవీన్



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి
కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పేదలకు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న సర్పంచ్ మమతా నవీన్ అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు పేదల పాలిట వరం ల ఉందన్నారు అలాగే ఎల్లంపల్లి గ్రామానికి 15 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం పట్ల మంత్రి దామోదర రాజనరసింహ కీ కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వాన్ని పేదలుకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దని, పదేళ్ల పాలనలో ఒక ఇల్లు రాలేదు సర్పంచ్ మమత నవీన్ తెలిపారు, ఎల్లంపల్లిలో,లబ్ది దారులు కోచ్చరి లక్ష్మి సంతోషం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ మమతా నవీన్ సెక్రెటరీ, సత్యం అధ్యక్షులు శివ శంకర్, ఏ ఎం సి డైరెక్టర్ రాజేష్, గౌడ్,వార్డ్ మెంబర్ సుభాష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కిష్టయ్య, సాయిబాబా, సాయిలు, తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ





సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఏప్రిల్ 9
చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన జంగం సత్తమ్మ, ముటుకులోజు శ్రీనివాస చారి కి మునుగోడు అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈరోజు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గారి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ గారి సమక్షంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య, జువ్వి నరసింహ గార్లు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ప్రభుత్వ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి-పల్లె శేఖర్ రెడ్డి.




సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 9
సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రాజేశ్వరరావు 32 వర్ధంతి సందర్భంగా సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంపన్న కుటుంబంలో పుట్టిన చంద్ర రాజేశ్వరరావు పేదలు, అణగారిన వర్గాల కోసం ఎర్రజెండా చేత భూమి యావదాస్తిని పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. నిజాం నిరంకుశ పాలనా సమయంలో తెలంగాణలో అనేకసార్లు పర్యటించి పార్టీ నిర్మాణానికి కృషి చేస్తూనే తెలంగాణ కమ్యూనిస్టు ఉద్యమ అగ్ర నాయకులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముద్దు మోయునుద్దీన్, లను సమన్వయపరుస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చంద్ర రాజేశ్వరరావు కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు టంగుటూరు రాములు బద్దుల సుధాకర్, రోషణ గారి అంజయ్య, దాసరి మనోహర్ ,వెంకటేష్ , బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను ప్రారంభించడానికి వస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ /సామాజిక తెలంగాణ /ఏప్రిల్ 9,
దేవరకొండ మండలంలోని ముదిగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొని గృహాల ను సర్పంచి విజయలక్ష్మి మల్లేష్ అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఇంటి యజమానికి ఎమ్మెల్యే బాలు నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా దేవరకొండ నియోజకవర్గం లో పేదలకు మంజూరైన ఇందిరమ్మ గృహాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, మంజూరైన గృహ యజమానులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ అధికారులు కూడా పర్యవేక్షించి త్వరగా పూర్తి చేయించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ మాజీ జడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ జీవన్ రెడ్డి సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర రామసింగ్ నాయక్ సర్పంచి విజయలక్ష్మి మల్లేష్ కవిత లచ్చిరాం మాజీ సర్పంచ్ మీడియా కోఆర్డినేటర్ నర్రా బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో సిసి రోడ్ ప్రారంభించిన నిమ్మ రమేష్

- సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్



సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

మెదక్ జిల్లా టేక్మాల్ ఎస్సీ కాలనీ గల రోడ్డు అధ్వాన్నంగా మారడంతో ప్రజల ఇబ్బం దులు గుర్తించి మంత్రి దామోదర్ రాజనర్సింహా దృష్టికి తీసుకెళ్లగా మంత్రిగారు వెంటనే స్పందించి ఎన్ ఆర్ ఆజీ ఎస్ ద్వారా 5 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా, టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్ ,మండల కాంగ్రెస్ అద్యక్షులు నిమ్మ రమేష్ గారు ,మాట్లాడుతూ మంత్రిగారికి దన్యవాదాలు తెలియజేస్తూ సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప సర్పంచ్ మేకల కాడి శంకరయ్య ,మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ చైర్మన్ షేక్ మజహర్, మెదక్ జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ ఆశిల సాగర్,మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, టౌన్ ప్రెసిడెంట్ బత్తుల కిషోర్ ,వార్డ్ మెంబర్, శివ గౌడ్, సాకలి యాదయ్య, కేశి రెడ్డి, సోలాపూర్ రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## కన్నెపల్లి మండల కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా జనార్దన్ రెడ్డి: ఘనంగా సన్మానించిన పార్టీ నాయకులు





మంచిర్యాల జిల్లా ప్రతినిధి,?ఏప్రిల్ 09, (సామాజిక తెలంగాణ),:

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులై, కన్నెపల్లి మండల పార్టీ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన చందుపట్ల జనార్దన్ రెడ్డిని గురువారం మండల నాయకులు ఘనంగా సన్మానించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారి కన్నెపల్లి మండల కాంగ్రెస్ నాయకులను కలవగా, వారంతా కలిసి ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు, కన్నెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పప్పుల రామాంజనేయ, యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్, మరియు ఆత్మ కమిటీ చైర్మన్ ఓడ్డెటి హనుమంతులు జనార్దన్ రెడ్డిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత కోసం నిరంతరం శ్రమిస్తున్న జనార్దన్ రెడ్డికి జిల్లా కార్యదర్శి పదవితో పాటు కన్నెపల్లి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడం సంతోషదాయకమని అన్నారు. ఆయన నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. కన్నెపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవ పోస్టర్ పరిష్కరణ



భువనగిరి,ఏప్రిల్ 9 సామాజిక తెలంగాణ

భువనగిరి పట్టణంలోని స్థానిక ప్రిన్స్,చౌరస్తా వద్ద,మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహనీ యుల జయంతి ఉత్సవ పోస్టర్,ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో జరిగే మహనీ యుల,జయంతి ఉత్స వాలను జయప్రదం చేయడానికి,పోస్టర్ ఆవిష్క రణ చేయడం జరిగిందని ఈ యొక్క మహనీయుల జయంతి ఉత్సవాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లొ ఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సుజవొద్దీన్ గౌరవ అధ్యక్షులు హమీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బయట తిరిగేవారు ఎండ తీవ్రతతో, వడదెబ్బ తో ముప్పు

**-ఎండలు 38-46 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి**

**-వడదెబ్బ తగిలిన వారు చల్లని పానీయాలు తాగకూడదు**

**-మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య**



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

చిన్నంబావి మండల కేంద్రంలోని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు ఇప్పటికే 35 నుండి 46 డిగ్రీలకు చేరుకున్నాయి. ఎండల భయంతో ప్రజలు బయట అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. దీని కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితమయ్యారు. అయితే, ఇంట్లో ఉన్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండతో పాటు, వేడిగాలులు కూడా పెరిగాయి. దీని కారణంగా, గది ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇంటి లోపల ఉన్నవారు కూడా వడదెబ్బకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిపై వేడి గాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. అందుకే ఇంట్లో ఉన్నప్పుడు కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఎండ కారణంగా గది ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. సాధారణంగా, గది ఉష్ణోగ్రతలు 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండాలి. కానీ ప్రస్తుతం, గది ఉష్ణోగ్రతలు 36 నుండి 46 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీని కారణంగా, గది వేడెక్కుతుంది మరియు ఆ ప్రభావం శరీరంపై కనిపిస్తుంది. శరీరాన్ని చల్లబరచడానికి, శరీరంలోని నీరు విడుదల అవుతుంది. దీనివల్ల డీహైడ్రేషన్ మరియు వడదెబ్బ వస్తుంది. బయటకు వెళ్ళినప్పుడు ఇండోర్ హీట్ స్ట్రోక్ ఎంత ప్రమాదకరమో వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇరుకైన గదులలో కిటికీలు మరియు తలుపులు మూసి ఉంచవద్దు. మీరు వాటిని మూసివేసి ఉంచితే ఉష్ణోగ్రత పెరుగుతుంది. కిటికీలు మరియు తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉండాలి. వేడి గాలి లోపలికి రాకుండా తడి కర్టెన్లు వేయాలి. గది ఉష్ణోగ్రత పెరిగితే, దానిని చల్లబరచడానికి ఫ్యాన్లు, ఏసీలు మరియు కూలర్లు ఆన్ చేయాలి. గది ఉష్ణోగ్రత 25 మరియు 30 డిగ్రీల మధ్య ఉండాలి. పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు ముఖ్యంగా ఇండోర్ హీట్ స్ట్రోక్‌కు గురవుతారు. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. డీహైడ్రేషన్ ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తీసుకోకూడదని సూచించబడింది. తీవ్రమైన ఎండలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గది ఉష్ణోగ్రత 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండేలా చూసుకోండి. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. రోజుకు కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కాటన్ దుస్తులు ధరించాలి. కిటికీలు మరియు తలుపులు తెరిచి ఉంచాలి. నేరుగా వేడి గాలి లోపలికి రాకుండా కర్టెన్లు కట్టాలి. అవసరమైతే, చల్లని గాలి కోసం తడి కర్టెన్లు, థర్మోకోల్ మరియు షీట్లను కిటికీలకు కట్టాలి. వృద్ధులు ఎక్కువగా మజ్జిగ మరియు నిమ్మరసం తీసుకోవాలి. వడదెబ్బకు గురైన పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా పండ్ల రసాలు తీసుకోవాలి. వడదెబ్బకు కూల్ డ్రింక్స్ అస్సలు తాగవద్దు. వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. మీరు వడదెబ్బకు గురైతే, మీ శరీరాన్ని తడి గుడ్డతో తుడవండి. మీ ఇంటిని చల్లగా ఉంచండి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత 99 డిగ్రీల ఫారెన్‌హీట్ దాటితే, చెమట రూపంలో నీరు పోతుంది. దీనివల్ల వ్యక్తి డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు, వడదెబ్బకు గురైన వ్యక్తి కోమాలోకి కూడా వెళ్ళవచ్చు. మీ ఇంటిని వీలైనంత చల్లగా ఉంచండి. ప్రతిరోజూ కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. డీహైడ్రేషన్‌తో బాధపడుతున్న వ్యక్తులు శీతల పానీయాలను తినకుండా ఉండాలి మరియు నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు మరియు ఓఆర్ఎస్ వంటి ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా చిన్నంబావి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## చౌటుప్పల్ మండల కేంద్రంలో యాదవ్ రాజకీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ - యాదవుల హక్కుల సాధనకు ఐక్యతే మార్గమని పిలుపు



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 9

చౌటుప్పల్ మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ్ రాజకీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక యాదవ నాయకులు, కార్యకర్తలు, యువత, మేధావుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. సమాజ అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం, హక్కుల సాధన లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదవ్ జేసీసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్ గారు హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. అలాగే మండల అధ్యక్షులు చినుకాని మల్లేష్ యాదవ్ గారు, గౌరవ అధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ గారు, ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్ గారు, రొండే నర్సింహా యాదవ్, పాండు యాదవ్, యముడాల సాయి కృష్ణ యాదవ్, అర్రగోని మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నాయకులందరూ సమాజ సమస్యలపై తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా మాట్లాడిన యాదవ్ నాయకులు యాదవులు ఐక్యంగా ఉంటేనే సమాజానికి న్యాయం సాధ్యమని పేర్కొన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా యాదవులు వెనుకబడటానికి ప్రధాన కారణం ఐక్యత లోపమని వారు అభిప్రాయపడ్డారు. అందుకే ప్రతి యాదవుడు ఒకే వేదికపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం యాదవ సమాజాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలంటే యాదవులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ చైర్మన్ నియమించాలని, కనీసం 5000 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. యాదవ యువత విద్యాభివృద్ధి కోసం యాదవ్ హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇది సమాజంలోని పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని నాయకులు వివరించారు. ఇంకా, జనాభా ప్రాతిపదికన యాదవులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రివర్గంలో యాదవులకు మంత్రి పదవి ఇవ్వడం అత్యవసరమని స్పష్టం చేశారు. యాదవులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.యాదవ జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే యాదవ్ రాజకీయ సదస్సును విజయవంతం చేయడానికి ప్రతి యాదవ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది యాదవ నాయకులు పాల్గొని సమాజ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా యాదవ సమాజంలో ఒక కొత్త ఉత్సాహం, చైతన్యం నెలకొన్నదని, భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలకు ఇది నాంది అవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. యాదవుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం యాదవ సమాజానికి ఒక దిశానిర్దేశకంగా నిలిచింది. ఐక్యత, చైతన్యం, రాజకీయ శక్తితో ముందుకు సాగితే యాదవుల లక్ష్యాలు ఖచ్చితంగా నెరవేరుతాయని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




భువనగిరి,ఏప్రిల్ 9 సామాజిక తెలంగాణ

56,వ ఎన్ ఎస్ యు ఐ,ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎ,న్,ఎస్,యు,ఐ యాదాద్రి,జిల్లా,ఉపాధ్యక్షులు నోముల తరుణ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ,హాస్పిటల్ లో పండ్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపెల్లి శ్రీవాణి రవికుమార్ హాజరై మాట్లా డుతు,విద్యా రంగంలో పారద ర్శకత,సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చేయడం ఎన్ఎస్‌యూఐ ప్రధాన లక్ష్యంగా కొనసాగు తుందని అన్నారు.అదే విధంగా విద్యార్థుల ఫీజు సమస్యలు,స్కాలర్‌షిప్‌లు ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై ఉద్యమాలు చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని, అన్నారు.ఈ కార్యక్రమం లొ ఎన్ ఎస్ యు ఐ నాయకులు నోముల కమల్ జానకి రామ్ రాకేష్ ఆకాష్ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దబావి గ్రామంలో బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

**- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు**
**- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం**
**- మండల సేవాదళ్ అధ్యక్షులు జల్తార్ రాజు యాదవ్**



**ఆలేరు,ఏప్రిల్ 9 సామాజిక తెలంగాణ**
పెద్దబావి (చాకంపల్లి) గ్రామానికి నూతనంగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు,ఆలేరు యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ వార్డు సభ్యులు జల్తార్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ... ఆలేరు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పెద్దబావి (చాకంపల్లి) రైతుల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా రైతుల ఇబ్బందులను తొలగించినందుకు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డులు, కొనుగోలు కేంద్రాలు ఇలా అనేక సంక్షేమ పథకాలతోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. మా గ్రామంలో ఐకేపీ కేంద్రం లేక రైతులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవతో కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించారని అన్నారు. ఈ విషయంలో కనీస సంబంధం లేని సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు తామే కొనుగోలు కేంద్రం సాధించామంటూ క్రెడిట్ కోసం పాకులాడటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, స్థానికంగా ఉన్న గ్రామస్తులకు కూడా తెలుసు అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయని, రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో పెద్దబావి చాకంపల్లి ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి మల్లారెడ్డి, పెద్దపైన సిద్ధులు యాదవ్, వాకిటి సత్తిరెడ్డి, వాకిటి చంద్రారెడ్డి, జల్తారి శ్రీను, వాకిటి రామ్, వాకిటి తిరుమలరెడ్డి, రమేష్, వాకిడి యాదిరెడ్డి, ప్రశాంత్ యాదవ్, గ్రామ నాయకులు, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె చేస్తున్న ఆర్టిసన్స్ ను చర్చలకు పిలవాలి సమస్యలను పరిష్కరించి సమ్మె ను నివారించాలి

**-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**




**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 9 (సామాజి క తెలంగాణ )**
విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను తక్షణమే కన్వర్షన్ చేయాలని, సమ్మె చేస్తున్న కార్మికులను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద టి.వి.ఏ.సి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె రెండో రోజు గురువారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని సంగీభావం తెలిపి మాట్లాడుతూ.. రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసన్స్ సమ్మె చేస్తున్నా ప్రభుత్వం చర్చలకు పిలువకపోవడం విచారకరమని అన్నారు. విద్యుత్ సంస్థలో గత 22 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం గుర్తించింది కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను విద్యార్హతలను బట్టి జూనియర్ లైన్ మెన్ లు గా డిప్లోమా వారికి సబ్ ఇంజనీర్లుగా ఆఫీస్ సబార్డినేటర్ లుగా జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నారని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే విద్యుత్ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మె ను నివారించాలని కోరారు. ఈ రెండవ రోజు సమ్మెలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు వీర స్వామీ జెఎసి జిల్లా చైర్మన్ జిట్టబోయిన లింగస్వామి, జిల్లా నాయకులు గుండ లింగారెడ్డి పెరిక శేఖర్ వేణుగోపాల్ రెడ్డి పెరమళ్ళ మురళి,అద్దంకి వెంకన్న లతీఫ్ విజయ్ ఉమాదేవి నాగమణి రమ్య సతీషు ప్రవీణ్, రమేషు నరసింహ, పవన్, మల్లయ్య, వెంకన్న , ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం నందం జిల్లా నాయకులు బాసాని వెంకటయ్య ,సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిని ప్రభుత్వ భూమిగా తప్పుగా నమోదు చేశారు

**ఆర్మూర్,ఏప్రిల్ 09 (సామాజిక తెలంగాణ):**
ఆలూర్ మండల కేంద్రంలోని సరస్వతి నగర్ కు చెందిన పట్టా భూమి సర్వే నంబర్ ను ఇందిరమ్మ కాలనీలో కలిపినందున అధికారులు విచారణ చేసి సరిచేయాలని సరస్వతి నగర్ కాలనీవాసులు తహసిల్దార్ రమేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు .ఆలూర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ పక్కన గల సరస్వతి నగర్ కు చెందిన సర్వేనెంబర్ 113/అ ,113/ఆ, 113/ఇ ,113/ఈ ,113/ఉ, 113/ఊ, 113/ఋ లోని పట్టా భూములు తమకు సంబంధించినవని చెప్పారు. ఈ భూములలో తాము గత 15 సంవత్సరాల నుంచి కాలనీగా ఏర్పడి ఇండ్లను నిర్మించి నివసిస్తున్నామని తెలిపారు .తమ పట్టా భూమికి చెందిన ఒక సర్వే నెంబర్ లను ఇందిరమ్మ కాలనీకి చెందిన సర్వే నెంబర్లు కలిపి పిఓపి గా నమోదు చేశారన్నారు.అనేక సంవత్సరాల నుంచి తాము ఉంటున్న పట్టా భూములను ఇందిరమ్మ



కాలనీ భూమి కింద తప్పుగా నమోదు చేసినందున తహసిల్దార్ విచారణ జరిపి తిరిగి పట్టా భూమిగా నమోదు చేయాలని వారు కోరారు .ఇందులో సరస్వతి నగర్ కు చెందిన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం ఎంపి డి ఓ కార్యక్రమంలోకళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





**(సామాజిక తెలంగాణ న్యూస్ షాబాద్)**
రంగారెడ్డి జిల్లాషాబాద్ ఎం పి డి ఓ, కార్యాలయంలో షాబాద్ మండలానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య.ఈ సందర్భంగా చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, ముఖ్యమంత్రి సహాయనిధి వంటి పథకాల ద్వారా నిరంతరం అండగా నిలుస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 32, మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 10,99,000/- విలువ గల చెక్కులను, అలాగే 30 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ లబ్ధిదారులకు రూ. 30,03,480/- విలువ గల చెక్కులను అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ పథకాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు గొప్ప సహాయంగా నిలుస్తాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## మక్తల్ మినీ ట్యాంక్ బండ్ పై అమరవీరుల స్తూపం తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించాలి

**-మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రంం అందించిన వార్డ్ కౌన్సిలర్ అల్కురి పావని**



**మక్తల్ ఏప్రిల్ 09 (సామాజిక తెలంగాణ)**
మక్తల్ నియోజకవర్గం లోని మినీ ట్యాంక్ బండ్ వద్ద తెలంగాణ అమరవీరుల స్తూపంతోపాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరుతూ రాష్ట్ర పాడి పశుసంవర్ధక మత్స్య డైరీ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని గురువారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా అల్కురి పావని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల స్మారకంగా స్థూపంను మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయాలని కోరారు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేయాలని కోరారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్ రంజాన్ రాజా బాసిద్బిన్ ఉమర్ మహమ్మద్ వలియోద్దీన్ అక్కల రాకేష్ అనంపల్లి రమేష్ వల్లంపల్లి ప్రవీణ్ కుమార్ అమ్రేష్ కడేచూర్ రాజేష్ దామరగిద్ద రాము తదితరరామ పాల్గొన్నారు

## సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ నేతృత్వంలో అన్నారుగూడెంలో ఇందిరమ్మ గృహాల సర్వే ప్రక్రియ వేగవంతం




**తల్లాడ ఏప్రిల్ 09,సామాజిక తెలంగాణ న్యూస్ ..**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం అన్నారుగూడెం పంచాయతీలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ నేతృత్వంలో రెండవ విడత ఇందరమ్మ గృహాల సర్వే ప్రక్రియ వేగవంతం అయ్యింది. ఆమెరకు గురువారం సర్పంచ్ ప్రభాకర్ తానే స్వయంగా పంచాయతీ సిబ్బందితో స్థానికంగా ఉన్న గృహాలు సందర్శించి,గృహాల యొక్క స్థితిని,పరిసరాల ప్రభావతను తెలుసుకుంటున్నారు, నిర్మాణానికి యోగ్యమైన ఇంటి స్థలాన్ని పరిశీలించి,కుటుంబ ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకొని గృహాన్ని నిర్మించుకునేందుకు తగు అవకాశాలపై పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరావుతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంబంధిత వార్డు మెంబర్,యువ నాయకులు రాచబంటి వంశీ, స్థానిక నాయకులు ఇస్నపల్లి శ్రీనివాసరావు,రాచబంటి సూరి,చందు,కొత్తూరి శ్రీనివాసరావు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల బస్టాండ్ దగ్గర అండర్ పాసింగ్ ఇవ్వాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి వినతి



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, ఏప్రిల్ 9 .

జాతీయ రహదారి 65 విస్తీర్ణంలో భాగంగా చౌటుప్పల్ లో బ్రిడ్జి నిర్మిస్తున్నారు బస్టాండ్ దగ్గర అండర్ పాసింగ్ ఇవ్వాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారిని చౌటుప్పల పురపాలక సంఘం 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి-సాయిలు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక-రమేష్ గౌడ్, 17 వార్డు ప్రముఖులు గంట్ల బుచ్చిరెడ్డి-చెల్లమ్మ, తూర్పాటి నరసింహ, తూర్పాటి శంకర్, మున్సిపల్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్, మున్సిపల్ ఐ ఎన్ టి యూసీ అధ్యక్షులు ముత్యాల గణేష్, 17వ వార్డు అధ్యక్షులు ఎస్.కె యూసుఫ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాదాని రాధ, అంబటి మహేష్, ముత్యాల మహాలక్ష్మి, సుర్కంటి వైష్ణవి, ఎడ్ల సత్యమ్మ, పెద్దగోని అంజయ్య గౌడ్, నల్ల లింగారెడ్డి, తూర్పాటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ పట్టణంలో అంగన్వాడీ టీచర్లకు మరియు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం





నల్గొండ బ్యూరో ఏప్రిల్ 9 (సామాజిక తెలంగాణ)

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:

- రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు, బాలల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుదన్నారు..
- అంగన్వాడీ సిబ్బంది గ్రామీణ స్థాయిలో పిల్లల పోషణ, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారనీ..
- సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లకు అందించిన మొబైల్ ఫోన్లు వారి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి దోహదపడతాయనీ..
- పిల్లలకు పంపిణీ చేసిన యూనిఫార్మ్ లు వారి విద్యాపై ఆసక్తిని పెంచుతాయనీ...
- అంగన్వాడీ లను మరింత గొప్పగా తీర్చిదిద్దటానికి నా వంతు సహకారం ఉంటుందని
- ఎమ్మెల్యే హామీ ఇచ్చారు...

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన, గర్వించదగిన క్షణం.



సామాజిక తెలంగాణ ఏప్రిల్ 9

పార్థ్ పవార్ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయడం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో కొత్త ఆలోచనలు, కొత్త శక్తికి నాంది పలుకుతుంది. ఈ సందర్భం దివంగత గౌరవనీయులు అజిత్ దాదా పవార్ దూరదృష్టి నాయకత్వం, సంస్థపై ఉన్న అంకితభావం, యువతను ముందుకు తీసుకెళ్లాలన్న వారి సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. వారి మార్గదర్శకత్వంలో పార్టీ ఎల్లప్పుడూ యువతకు అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగింది. పార్థ్ పవార్‌లి పార్లమెంట్ ప్రవేశం యువశక్తికి ప్రతీకగా నిలుస్తూ, అభివృద్ధి, విధానాల రూపకల్పన, ప్రజా సమస్యల పరిష్కారంలో యువత చురుకైన పాత్ర పోషించేందుకు దారి చూపిస్తుంది. ఇది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, యువ భారతంపై పెరుగుతున్న విశ్వాసానికి ప్రతీక. ఆయన పార్లమెంట్‌లో ఉండటం ద్వారా యువత స్వరం మరింత బలపడుతుంది. రాష్ట్రపతి సునేత్ర అజిత్ దాదా పవార్ నాయకత్వంలో నేషనలిస్ట్ యూత్ కాంగ్రెస్ యువత సాధికారత దిశగా నిరంతరం కృషి చేస్తోంది.

# నకిలీ కరెన్సీ నోట్లతో మోసాలకు పాల్పడుతున్న విదేశీ నిందితుడు అరెస్ట్

**- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ..**







నల్గొండ బ్యూరో ఏప్రిల్ 9 (సామాజిక తెలంగాణ) నల్గొండ జిల్లా తిప్పర్తి మండల పరిధిలో నకిలీ 500 రూపాయల నోట్ల ఆకారంలో ఉన్న కాగితాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఒక నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

నిందితుల వివరాలు A-1: Salman @ Uma Daliya -- (పరారీలో ఉన్నాడు). A-2: Goita Soungalo, వయస్సు 53 సంవత్సరాలు, వృత్తి రైతు, నివాసం Paramount Colony, Towli-chowki, Hyderabad. స్వస్థలం: Gougou, Mali, West Africa. (వీసా గడువు: 03-ఆగస్టు-2024 వరకు)

**కేసు వివరాలు :**

క్రైమ్ నం: 66/2026 Sec: 318(4) r/w 3(5) BNS & Sec. 3(2)(a) of Foreigners Act (420 r/w 34 IPC) తిప్పర్తి పోలీస్ స్టేషన్:

తిప్పర్తి పోలీసుల దర్యాప్తులో తెలిసిన వివరాల ప్రకారం, నిందితుడు సుమారు రెండు సంవత్సరాల క్రితం పశ్చిమ ఆఫ్రికాలోని మాలి దేశం నుండి భారతదేశానికి వచ్చి, కొంతకాలం బెంగళూరులో నివసిస్తూ ఆఫ్రికన్ పండ్లు మరియు ఇతర వస్తువులు విక్రయిస్తూ జీవనం సాగించాడు. అనంతరం కొంతమంది విదేశీయులతో కలిసి వాట్సాప్ గ్రూప్ ద్వారా పరిచయాలు పెంచుకుని, వీరు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నకిలీ కరెన్సీ నోట్ల పేరుతో మోసాలకు పాల్పడే కుట్ర పన్నారు. నిందితులు వారి పథకంలో బాగంగా ముందుగా అమాయక వ్యక్తులను వాట్సాప్ ద్వారా సంప్రదించి, ఒక లక్ష రూపాయల అసలు కరెన్సీకి బదులుగా ఐదు లక్షల రూపాయల విలువ గల ?500 నోట్లను ఇస్తామని నమ్మబలుకుతారు. బాధితుడు నమ్మకపోతే, నల్లటి రంగు పూసిన 500 రూపాయల నోట్ ప్రత్యేక రసాయనంతో కడిగి నిజమైన నోటుగా మారినట్లు ప్రదర్శన చూపించి మోసం చేస్తారు.

**తాజా ఘటన వివరాలు**

తేదీ 06-04-2026 న తిప్పర్తి మండలం మల్లేపల్లి వారిగూడెం దాబా వద్ద వంగూరి జానయ్య అనే వ్యక్తిని నిందితుడు మోసం చేసి 1 లక్ష అసలు కరెన్సీ తీసుకుని, 5 లక్షల విలువ గల నోట్ల కట్టగా నమ్మబలికి, పైభాగంలో నాలుగు ఒరిజినల్ 500 నోట్లు చూపించి మిగతా భాగంలో నల్లటి కాగితాలను ఇచ్చాడు.బాధితుడు ఇంటికి వెళ్లి ఆ కట్టను నిందితుడు ఇచ్చిన రసాయనంతో కడిగి చూడగా దానిలో ఎటువంటి మార్పు లేకపోవడం తో తాను మోసపోయినట్లు తెలుసుకున్నాడు.తరువాత తన స్నేహితుడు నకరెకంటి అంబేద్కర్ ఏ అభిరామ్ సహాయంతో నిందితుడిని మళ్లీ సంప్రదించి, 2 లక్షలు ఇస్తామని చెప్పి 10 లక్షల విలువ గల నోట్లు కావాలని అడిగారు. ఈ క్రమంలో తేదీ 09-04-2026 న మధ్యాహ్నం 12:30 గంటలకు తిప్పర్తి రైల్వే స్టేషన్ వద్దకు వచ్చిన నిందితుడు Goita Soungalo ను బాధితుడు మరియు అతని స్నేహితుడు పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

**నిందితుడి వద్ద నుండి క్రింది వస్తువులను స్వాధీనం చేసుకున్న వివరాలు**

1).నాలుగు కట్టల బ్లాక్ కలర్ 500 నోట్ల సైజు కాగితాలు.
2).ఒక రసాయన ద్రావణం,పౌడర్.
3).ఒక Redmi కంపెనీ మొబైల్ ఫోన్.
4).నాలుగు ఒరిజినల్500 రూపాయల నోట్లు.

**గతంలో ఇతనిపై నమోదైన కేసులు.**

1.62/2024 U/s 420 R/w 34 of Indian Penal Code, & Section 3(ii)(e) of Foreigners Act of Malkajgiri Police Station, and this case charged on 19.11.2025, vide PRC No. 24/2025, it is PT).

2.Cr No 808/2025, Sec: 318(4) r/w 3(5) BNS & Sec. 3(2)(a) of Foreigners Act (420 r/w 34 IPC) Dt. 01.11.2025 of Malkajgiri PS.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ తరహా నకిలీ కరెన్సీ నోట్ల పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా లావాదేవీల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు సూచించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించినందుకు గాను నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, శాలిగౌరారం సి.ఐ కొండల్ రెడ్డి, తిప్పర్తి ఎస్.ఐ వి. శంకర్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు.

# తిప్పర్తిలో ఐకెపి కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**-బద్దం రజిత సుదీర్.**
**-ముఖ్యఅతిథిగా తిప్పర్తి తాసిల్దార్ రామకృష్ణ.**



నల్గొండ బ్యూరో ఏప్రిల్ 9 (సామాజిక తెలంగాణ) తిప్పర్తి గ్రామంలో ఐకేపీ మహిళా సంఘబంధల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తాసిల్దార్ రామకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బద్దం రజిత సుధీర్ మాట్లాడుతూ.రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలుతగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు.. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వారి పేర్కొన్నారు. నూతన పారిశుధ్య వాహనం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బద్దం రజిత సుధీర్. తిప్పర్త గ్రామ పంచాయతీ పరిధిలోనీ శ్రీశ్రీశ్రీ త్రిపుర సుందరి దేవి ఆలయంలో నూతన పారిశు ధ్య వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి వాహనం ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరసింహస్వామి, మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, ఏపీఎం హరి, మరియు ఉపసర్పంచ్ నూకల దేవకమ్మ సైదులు, వార్డు సభ్యులు , మాజీ సర్పంచులు, సంఘ బంధం సభ్యులు, గ్రామ పెద్దలు, వంగూరి సుజాత కిరణ్, పొలగొని సర్వయ్య, తుమ్మల నాగరాజు, తండు సతీష్ గౌడ్, కిన్నెర రవి, వల్లపురెడ్డి నవీన్ రెడ్డి, చింతకుంట్ల రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
# ఎస్ ఆర్ నగర్ ఏసిపి రాఘవేంద్రరావు

ఏప్రిల్ 9 ఎస్ ఆర్ నగర్ (సామాజిక తెలంగాణ) బికె కూడా పార్కు వద్ద శ్రీనివాసా సమాజసేవ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డి పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యాహ్న మిత భోజన కేంద్ర వద్ద బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సార్ నగర్ ఏసీపీ రాఘవేంద్రరావు మాట్లాడారు సైబర్ నెరగాళ్ల మాయలో పడకుండా గుర్తులు మహిళలు యువకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు సైబర్ నేరాల పై ప్రతి



ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే 1930 లేక 100కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు ట్రస్టు వ్యవస్థాపకుడు డి పార్థసారథి ఏడుపదుల వయసు దాటిన ఒక దీక్షతో పేదలకు చేస్తున్న సేవలు ఎనలేనవని కొనియాడారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ఆర్ నగర్ డిఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, ఏప్రిల్ 9**

చౌటుప్పల మండల పరిధి లోని పంతంగి గ్రామంలో భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో గ్రామ రేషన్ షాప్ ఎదుట ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఎకకాలంలో మూడు నెలల బియ్యం పంపిణిపై హర్షిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ బోయ సదానందం మాట్లాడుతు.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యాన్ని పేద ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్,మే,జూన్ మూడు మాసాల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎండలు ముదిరిన వేల రేషన్ లబ్ధిదారులకు నెల నెల రేషన్ షాపుల చుట్టూ తిప్పుకోవడం వల్ల వారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని భావించి పెద్ద మనసుతో ప్రధానమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. సాధారణ తెల్ల రేషన్ కార్డుదారులకు నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు కలిపి 18 కిలోలు, అంత్యోదయ కార్డుదారులకు నెలకు 35 కిలో చొప్పున మూడు నెలలకు గాను 105 కేజీల బియ్యాన్ని ఒకేసారి ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదలకు అందించే 6 కిలోల రేషన్ బియ్యం లో 5 కేజీలు కేంద్రానివి,అయితే కేవలం 1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఇస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రధాన నరేంద్ర మోడీ ప్రభుత్వం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, గ్రామ వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి, బండ శేఖర్, గుండె పురం ప్రతిభ నరేష్, గాడుదుల శ్వేత ప్రవీణ్,బొమ్మని రాజశేఖర్,బాతరాజు వెంకటేష్, భాజపా బూత్ అధ్యక్షులు మిర్యాల సంతోష్,మార్గం వెంకటేష్, తూర్పునూరి దయాకర్, కడగంచి మల్లేష్,శ్యామల మహేష్, బర్మ లింగస్వామి, మాదగోని సతీష్,బాతరాజు పెద్ద వెంకటేష్, పల్లె వెంకటేష్, ఏలూరి నితీష్ తదితరులు పాల్గొన్నారు.



# మూడు కోట్లు మింగేసిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**నాకు ఎలాంటి సంబంధం లేకున్నా కావాలని నన్ను బదనం చేస్తున్న కోరు కంటి చందర్..**

**ఆర్ ఎఫ్ సి ఎల్ ఉద్యోగ దందాపై నోరు విప్పిన గోపగోని మోహన్ గౌడ్...**

**నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని గోపగోని మోహన్ గౌడ్ హెచ్చరించాడు**

**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

ఆర్ ఎఫ్ సి ఎల్ ఉద్యోగ దందాలో మూడు కోట్ల రూపాయలు జరిగిన కుంభకోణంలో నా పై



అకారణంగా,బురద జల్లుతూ నాపై సోషల్ మీడియాలో తన అనుచరులతో అసత్య ప్రచారాలు చేయిస్తున్న,కోరుకంటి చందర్ కి తగిన గుణపాఠం చెప్తానని ఈరోజు జరిగిన ప్రెస్ మీట్ లో ఘాటుగా స్పందించి, మాట్లాడుతూ గోపగోని మోహన్ గౌడ్ పేర్కొనడం జరిగింది. కోరుకంటి చందర్ ప్రధాన అనుచరులు వాళ్ల ఇంటి దగ్గరి, వ్యక్తులే ఈ కుంభకోణంలో ప్రధాన పాత్ర వహించినారు. వాళ్లు తప్పు చేసి నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, నాకు ఎటువంటి సంబంధం లేదు నాకు అప్పచెప్పినటువంటి బాధ్యతను అకౌంటెంట్గా, సక్రమంగా నిర్వర్తించాను. వారి యొక్క నగదును వారి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇచ్చేశాను. నా దగ్గర దీనికి సంబంధించినటువంటి పూర్తి ఆధారాలు బ్యాంక్ స్టేట్మెంట్లు అన్ని విధాల ఉన్నాయి. ఇక మీదట నాపై ఎటువంటి అసత్యపు ఆరోపణలు చేసిన తెలంగాణ భవన్ లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని హెచ్చరించినాడు. దీనిపై వెంటనే సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గోపగోని మోహన్ గౌడ్ డిమాండ్ చేయడం జరిగింది.

# జనాభా పెరుగుదలకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీర్చాలి

**వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి**

**ప్రస్తుత అవసరాలకు భవిష్యత్తు అవసరాలకు సరిపడా త్రాగునీరు అందించడానికి కావలసిన అంచనాలను రూపొందించండి .**

**త్రాగునీటి సమీక్ష సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**





**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ డివిజన్ న్యూస్, ఏప్రిల్ 9**

మునుగోడు నియోజకవర్గం లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా గతంలో త్రాగునీటి కేటాయింపుల ప్రణాళికలు సరిగా లేవని అందుకే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డిమాండ్ కు తగ్గ సప్లై సరిపోవడంలేదని.. వీటిని అధిగమించడానికి సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు... వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ఉండడానికి తీసుకోవాల్సిన చర్య ల పై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులు నియోజకవర్గ నాయకులు చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రస్తుతం అవసరానికి కావలసిన త్రాగునీటి డిమాండ్ ఎంత ఉంది?సప్లై ఎంత చేస్తున్నారు? సప్లై లో లీకేజీల పరిస్థితి, పంపుల కెపాసిటీ ఎంత?ఓవర్ హెడ్ ట్యాంకుల కెపాసిటీ ఎలా ఉంది అనే విషయాలకు సంబంధించి కూలంకషంగా చర్చించారు. మునుగోడు నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీటి కేటాయింపులు జరిపినప్పుడు పెరుగుతున్న జనాభా డిమాండ్ కు అనుగుణంగా కేటాయింపులు జరపకపోవడం వల్ల ప్రస్తుతం పెరిగిన జనాభా కు త్రాగునీరు సరిపోవడంలేదని దీనిని అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లాంటి ప్రాంతాల్లో ప్రభుత్వం చూయించే జనాభా లెక్కల కంటే పదుల రెట్లు జనాభా పెరిగిపోయారని మిగతా పట్టణాలలో కూడా జనాభా ప్రస్తుతం పెరిగిన జనాభాతో పాటు భవిష్యత్తులో పెరగబోయే జనాభాకు అనుగుణంగా త్రాగునీటి అవసరాలు తీర్చే విధంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక సమగ్రమైన త్రాగునీటి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 46.51 ఎం ఎల్ డి త్రాగునీరు అవసరం ఉండగా ప్రస్తుతం 27.8 ఎమ్మెల్డీల మీరు మాత్రమే వస్తుందని అధికారులు విన్నవించారు. ఈ గ్యాప్ ను పూడ్చడానికి ఎక్కువ మొత్తంలో త్రాగునీరు వచ్చేలా చేయడానికి కావాల్సిన బల్క్ సప్లై, మోటార్ల కెపాసిటీ పెంపుదల, ఇంట్రా నెట్వర్క్ కెపాసిటీ పెంపు, ఓవర్ హెడ్ ట్యాంకుల పెంపు, డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ కెపాసిటీ పెంపు అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ జిల్లా ఉన్నతాధికారులతో పాటు ఆయా మండలాల ఇంజనీర్లు, చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీల కమిషనర్లు చైర్మన్లు మునుగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులు చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, నియోజకవర్గ నాయకులు పబ్బు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసం ఐద్వా సంఘాలు.

**-ప్రతి మహిళ ఐద్వా సభ్యత్వం తప్పనిసరి తీసుకోవాలి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆడెపు రజిత**



**సామాజిక తెలంగాణ ప్రతినిధి సిరిసిల్ల**

మహిళల రక్షణ కోసం నిరంతరం చేయి చేయి కలుపుతూ ఒకటవుతున్న మహిళలు మహిళల కంటే ఒక రక్షణ ఉండాలి అనే ఉద్దేశంతో ఐద్వా సంఘం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దేశంలో జరుగుతున్న మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాల కోసం మహిళలు అందరు చేయి కలిపి రాష్ట్ర మొత్తంలో ఐద్వా సంఘాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నెహ్రూ నగర్ 6 వ వార్డులో మహిళా సంఘాల ఐద్వ సభ్యత్వ నమోదు ప్రోగ్రాం ని జిల్లా ఐద్వా అధ్యక్షురాలు ఆడెపు రజిత ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. సభ్యత్వ నమోదు పొందినవారు. సిహెచ్. లక్ష్మి, బి. రామ,వై. వెంకటవ్వ,ఎ. ఉమ, వై .అన్నపూర్ణ ,వి. హేమలత వై. అనసూర్య, కే. పద్మ, సిహెచ్. బాలమణి, జి. రాజవ్వ, ఏ .సౌజన్య, బి. పూజిత, సభ్యత్వ నమోదు పొందారు. లాగే మహిళల రక్షణ కోసం ఏర్పడిన ఐద్వా సభ్యత్వ నమోదుని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆడెపు రజిత పేర్కొన్నారు.

## ఫీజుల విషయంలో తగ్గని ప్రైవేట్ పాఠశాలల వేధింపులు

**- చోద్యం చూస్తున్న విద్యా అధికారులు**

**- ఓటు హక్కు లేదని పిల్లలను పట్టించుకోని రాజకీయ విద్యార్థి నాయకులు**



**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

గోదావరిఖనిలోని పలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు కేవలం ధనార్జన ధ్యేయంగా పెట్టుకొని విద్యను వ్యాపారంగా చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తూ విద్యార్థులకు కనీసమైన మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైన యాజమాన్యాలు ఏ స్కూల్లో చూసిన ఒకే ఒక మాట ఫీజులు మొత్తం కట్టందే పిల్లలకు హాల్ టికెట్లు ఇవ్వము ఇన్చార్జి ప్రిన్సిపాల్ లకు ఎగ్జామ్స్ పెట్టమని ఖచ్చితంగా చెబుతున్న యాజమాన్యాలు ఇంత జరుగుతున్నా కూడా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్న విద్యాధికారులు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకొని విద్యార్థులకు త్వరగా హాల్ టికెట్లు ఇప్పించి పరీక్షలు రాపించే విధంగా చూడవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరడం జరిగింది విద్యార్థులకు కూడా ఓటు హక్కు కల్పిస్తే బాగుండనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.

## రామగుండం లో బి.ఎల్.ఓ లు గా రాజీనామా చేసిన 114 మంది ఆర్పీ లు.

**-బి.ఎల్.ఓ లుగా**

**-దూర ప్రాంతాలకు పంపడం ద్వారా ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది.**



**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**

రామగుండం నియోజకవర్గం లో బూతు లెవెల్ అధికారులుగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్పీలు 2016 నుంచి వారికి అనుకూలమైన ప్రాంతంలో పని చేస్తున్న వారిని రెవెన్యూ అధికారులు కొంతమంది ఆర్పీలను దగ్గరి ప్రాంతం నుండి దూర ప్రాంతాలకు పంపడం వల్ల ఆర్పీ లపై ఆర్థిక భారం పడుతుంది. ఆర్పీ లు ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు చెందిన వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఇప్పించేందుకు తమ విధులను నిర్వర్తించడం జరుగుతుంది. ఇది కాకుండా అదనంగా ఆర్పీ లు బి.ఎల్.ఓ విధులు కూడా ఎలాంటి బెనిఫిట్ లేకుండా అదనంగా చేయడం జరుగుతుంది. ఆర్పీ లు స్వంతం గా డబ్బులు పెట్టుకుని రవాణా భారాన్ని మోయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోతున్నారు, ఎందుకంటే ఆర్పీలకు గౌరవ వేతనం కూడా 6 వేలు మాత్రమే ఇస్తారు, అదనంగా బి.ఎల్.ఓ లు గా పని చేస్తున్న ఆర్పీ లకు ప్రభుత్వం ఎలాంటి రవాణా ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. కనుక దూర ప్రాంతాల కు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలు వెళ్ళేందుకు సుముఖంగా లేరు, కొంత మంది అధికారులు ఆర్పీ లను దూర ప్రాంతాలకు వెళ్ళాలని ఒత్తిడి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నందున 114 మంది ఆర్పీ లు బి.ఎల్.ఓ లు గా విధులు నిర్వహించలేమని పేర్కొంటూ రాజీనామా చేయడం జరిగిందని, కనుక జిల్లా కలెక్టర్ గారు స్పందించి దూర ప్రాంతాలకు బి.ఎల్.ఓ లు గా ఆర్పీలను పంపకుండా దగ్గర ఉన్న ప్రాంతాలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్పీ లు కోరుతున్నారు.

## నూతన బోర్ మోటర్ ప్రారంభించిన

**-సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి**





సామాజిక తెలంగాణ దోమ మండలం ఏప్రిల్09

దోమ మండల కేంద్రంలోనీ నర్సరీ దగ్గర మరియు మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఉదాన్ రావు పల్లి గ్రామంలో నూతన బోర్ మోటర్ ప్రారంభించిన సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని అన్నారు. గ్రామంలో ఎలాంటి నీటి కష్టాలు రాకుండా చూడటమే తమ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాకటి వెంకటయ్య, దుద్యాల మల్లేష్, ఈరారపు వెంకటయ్య, గొల్ల కృష్ణ, షబ్బీర్, కరణం వసంత్, జాకరం నారాయణ, బెస్త లక్ష్మణ్, బాల్ రెడ్డి, శివ, గొల్ల రమేష్ అంజిలయ్య, ఎల్లయ్య, బురాన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెబ్బేరు మరో మారు గంజాయి గుప్పు మంది

**-చేదించిన పోలీసులు.**



.పెబ్బేరు ఏప్రిల్ 9 సామాజిక తెలంగాణ

పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి గుప్పుమంది. గురువారం ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వహించారు . ఎస్సై యుగంధర్ రెడ్డి కథనం మేరకు ఉదయం 10 గంటల సమయంలో బాలాజీ ధాబా సమీపంలో ఇద్దరు వ్యక్తులు గాంజాయ్ అమ్మడానికి వస్తున్నట్టు సమాచారం రావడంతో అప్రమత్తం చేశారు. పెబ్బేరు తాసిల్దార్ సత్యనారాయణ రెడ్డి మరో ఇద్దరు ప్రభుత్వ అధికారులు పంచులను పిలిపించుకొని క్లూస్ టీం వారి సహాయంతో వెళ్లారు. ఉదయం పదకొండు గంటల సమయంలో ఇద్దరు మాకు ఉన్న ఆనవాళ్లు ప్రకారంగా ఇద్దరు అక్కడికి వచ్చారు. పోలీసులు పట్టుకొని విచారించగా బీహార్ కు చెందిన ప్రవీణ్ కుమార్, బబ్లు కుమార్ సింగ్ బాలాజీ రైస్ మిల్ లో పని చేయుచున్నారని చెప్పారు వారి వద్ద రెండు చిన్న ప్యాకెట్ల గంజాయి ఒక్కొక్క ప్యాకెట్స్ సుమారు నాలుగు గ్రాములు కలవి ఇద్దరి వద్ద నుండి నాలుగు ప్యాకెట్లు మొత్తం 16 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిని విచారించారు .ధీరజ్ ఠాకూర్ ఇతను షేరుపల్లి దగ్గర ఉన్న సప్తగిరి రైస్ మిల్లులో హమలి గా పనిచేయుచున్నాడు అతని వద్దు ప్యాకెట్ 200/- చొప్పున తీసుకోని అవసరం ఉన్న వారికి 400/- చొప్పున అమ్మి లాభాలు పొందుతున్నారు వీరిద్దరిని అదుపులోకి తీసుకొని అక్కడికి వెళ్లి దిరాజ్ ఠాకూర్ ని పట్టుకొని అతని వద్ద నుండి 12 ప్యాకెట్ల గంజాయి సుమారు 48 గ్రాములు స్వాధీనం చేసుకొన్నారు .అతనిని విచారించగ అతను గత 45 రోజుల క్రితం బీహార్ రానివర్ అనే వ్యక్తి దగ్గర 250 గ్రాములు తీసుకొచ్చి ప్రవీణ్ బబ్లు సింగ్ ద్వారా విక్రయించారు. మొత్తంగా 64 గ్రాముల గంజాయి మరియు 3 మొబైల్ ఫోన్స్ ని స్వాధీనం చేసుకొన్నారు గతంలో వీరి వద్ద నుండి మండల పరిధిలోని వైశాకాపూర్ గ్రామానికి చెందిన అజిత్ నాయుడు, రాకేష్ పెబ్బేరు కు చెందిన వెంకటేష్ , చింతకాయల శివ అనే నలుగురు వ్యక్తులు గాంజాయ్ వాడుతున్నట్టు గుర్తించారు. తదుపరి ఆ నలుగురిని కూడా పట్టుకొని అరెస్టు చేశారు స్థానిక మేజిస్ట్రేట్ విచారించి ఆసుపత్రికి పంపించినట్లు ఎస్సై తెలిపారు

## జిల్లా డా బి ఆర్ అంబేద్కర్ 4వ జాతర కు సంబంధించిన ఏర్పాట్ల గురించి

**-చర్చించిన - కోశాధికారి ప్యాట నాగమ్మ**



మక్తల్ ఏప్రిల్ 09 (సామాజిక తెలంగాణ)

గురువారం రోజు మాధ్వార్ గ్రామం మక్తల్ మండలంలో నారాయణపేట జిల్లా అంబేద్కర్ నాలుగవ జాతర కోశధికారి ప్యాట నాగమ్మ అధ్యక్షతన మధ్వార్ అంబేద్కర్ కమిటీ హాల్ దగ్గర అంబేద్కర్ యువజన కమిటీ సమావేశం ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో అంబేద్కర్ నాలుగవ జాతర కు సంబంధించిన విషయాలను చర్చించి వారు జిల్లా అంబేద్కర్ జాతర బాధ్యతలు తీసుకోవడమైనది అలాగే మాధ్వార్ అంబేద్కర్ యువజన కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కూడా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు ఇ కార్యక్రమంలో కె శ్రీనివాసులు ఫీల్ అసిస్టెంట్ ప్యాట రాములు పంచాయితీ సెక్రెటరీ గుడిసె రాజు బ్యాంకు బోక్కి తిమ్మయ్య లైన్మెన్ బోక్కో కృష్ణయ్య గుడిసె తిమ్మయ్య బాట నరసింహ బాట బీమ్మప్ప బాట రాజు బాట చిన్న నరసింహ గోకరి తిమ్మయ్య ఎం పరశురాం ఎం అంజి బి నరేష్ సిద్దు బి పరుశురాం కర్నే రాజు ప్యాట అరవింద్ కర్నే నరేష్ గోకరి తిమ్మయ్య ప్యాట రాజు బోక్కి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్ డంపింగ్ యార్డ్ సమస్య పై వేం నరేందర్ రెడ్డి ని కలిసినా సబ్బన్ వెంకట్



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 9 ఏప్రిల్

హుజూరాబాద్ పట్టణంలో వివాదాస్పదంగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తున్న సబ్బన్ వెంకట్ మరో ముఖ్యమైన ముందడుగు వేశారు. ఈ క్రమంలో ప్రముఖ నేత వేం నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమస్య తీవ్రతను వివరించారు.డంపింగ్ యార్డ్ కారణంగా నేల, భూగర్భ జలాలు కలుషితం కావడం, రైతుల జీవనోపాధి దెబ్బతినడం, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదాలను వెంకట్ స్పష్టంగా తెలియజేశారు. అలాగే ప్రజల్లో పెరుగుతున్న ఆందోళనను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమస్యను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లేందుకు సబ్బన్ వెంకట్ త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. వచ్చే 15 రోజుల్లో సీఎం ను కలిసి ప్రజల సమస్యను నేరుగా వివరించనున్నట్లు చెప్పారు.“నేను ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు..కానీ ప్రజలకు నష్టం చేసే నిర్ణయాలకు మాత్రం కచ్చితంగా వ్యతిరేకం అంటూ,హుజూరాబాద్ ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు నాకు ముఖ్యము,” అని స్పష్టం చేశారు. ప్రజల ప్రధాన డిమాండ్లు: 1, డంపింగ్ యార్డ్ పనులను తక్షణమే నిలిపివేయాలి,2 ప్రస్తుత ప్రణాళికను పూర్తిగా రద్దు చేయాలి. 3 సమగ్ర పర్యావరణ ప్రభావ అంచనా (ఇ ఐ ఏ )నిర్వహించాలి.4 ప్రజా భాగస్వామ్యంతో పారదర్శక నిర్ణయం తీసుకోవాలి. 5 నివాస ప్రాంతాలకు దూరంగా ప్రత్యామ్నాయ స్థలం ఎంపిక చేయాలన్నారు. ప్రజల సమస్యను తన సమస్యగా భావించి ముందుకు సాగుతున్న సబ్బన్ వెంకట్‌పై స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి ఇసుక మాఫియా తీవ్ర సమస్యగా మారింది

**- 3వ వార్డు సభ్యుడు బండారి ప్రశాంత్**



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 9 ఏప్రిల్

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వెంకటేశ్వర్ల పల్లి లో గత మూడు నెలలుగా కొనసాగుతున్న ఇసుక రవాణా గ్రామ ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీస్తోందని ఆయన తెలిపారు.(పాత కొరపల్లి గ్రామపంచాయతీ) వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిందని పేర్కొన్నారు. చెక్‌పోస్ట్ కారణంగా ఇసుక మాఫియా కార్యకలాపాలు గ్రామంలోని అంతర్గత వీధుల వైపు మళ్లి, రోజుకు కనీసం 300కు పైగా ట్రాక్టర్లు అధిక వేగంతో రాకపోకలు సాగిస్తున్నాయని వివరించారు. దీంతో గ్రామంలోని రోడ్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయి, దుమ్ము, శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు, మహిళలు రోడ్లపై నడవడం కూడా ప్రమాదకరంగా మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఏ ట్రాక్టర్ వేగంగా వస్తుందో తెలియని పరిస్థితిలో ప్రమాద భయం నెలకొంది. గతంలో చిన్నపాటి ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారుల నుండి తగిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## హుజురాబాద్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 9 ఏప్రిల్

హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు మాట్లాడుతూ, హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల కేవలం హుజురాబాద్ మండలం,పట్టణ ప్రజలకే కాకుండా చుట్టుపక్కల ఉన్న సైదాపూర్, కేశాపట్నం, మానకొండూర్ భీమదేవరపల్లి మండలాల ప్రజలు మరియు రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ కారణంగా గాలి, నీరు, భూమి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, ముఖ్యంగా రైతుల వ్యవసాయ భూములు, పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, రైతుల భవిష్యత్తు మరియు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలనుకుంటున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని కలెక్టర్ గారిని కోరారు ఎమ్మెల్యే గారితో రాజ కార్పొరేషన్ మాజీ చెర్మన్ బండ శ్రీనివాస్,మున్సిపల్ చెర్మన్ ప్రశాంత్ కుమార్,కౌన్సిలర్ రవీందర్ రావు రాజపల్లి సర్పంచ్ మల్లరెడ్డి,మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి మాజీ PACS చెర్మన్ కొండల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ RK రమేష్ ఉప సర్పంచ్ సతీష్,శ్రీనివాస్ ఉన్నారు

## నేత్రదాత పులవేణి కొమురయ్య సంస్మరణ సభ నిర్వహణ -ఇద్దరికీ చూపు అందించిన మహోన్నత దానం





సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 9 ఏప్రిల్

తేదీ 9-4-2026 గురువారం రోజున కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం మోతుకుల గూడెం హనుమండ్లపల్లెలో నేత్రదాత కీర్తిశేషులు పులవేణి కొమురయ్య (82) సంస్మరణ సభను వారి నివాసంలో కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నిర్వహించారు. పులవేణి కొమురయ్య 30-3-2026న కిడ్నీ వ్యాధితో మరణించగా, తన నేత్రాలను దానం చేసి ఇద్దరికీ చూపును ప్రసాదించడం ద్వారా మహోన్నత సేవ చేశారు.ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నేత్రదాతకు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను అభినందించారు. అలాగే నేత్ర, అవయవ, శరీర దానాల ప్రాముఖ్యతపై సభకు హాజరైన బంధుమిత్రులకు అవగాహన కల్పించారు.సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు యం. నరహరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్, వంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుమారులు చంద్రయ్య, వెంకటేష్, కుమార్తెలు గండు దేవక్క, జిలుక పద్మ, భార్య కేతమ్మ మరియు కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# టీపీసీసీ డాక్టర్ సెల్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ డి. వీరన్న నాయక్ నియామకం



**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 9 సామాజిక తెలంగాణ):**
టీపీసీసీ డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం జనరల్ సెక్రటరీగా డాక్టర్ డి. వీరన్న నాయక్ నియమితులయ్యారు. గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం చైర్మన్ డాక్టర్ ఎం. రాజీవ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ డి. వీరన్న నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, డీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళీ నాయక్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తనకు అందించిన సహకారాన్ని ఆయన గుర్తుచేశారు.
ఇక జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మద్దతు తనకు మరింత బలాన్నిచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యంగా బండి శ్రీనివాస్ గౌడ్, గార్లపాటి వెంకటరెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, బాదావత్ రాము నాయక్, అంబటి వెంకటనారాయణ, అంబటి వీరభద్ర, దొంగల జనార్దన్ రెడ్డి, కొర్ని రవీందర్ రెడ్డి, లూనావత్ జ్యోతి కరుణాకర్, భూక్య గోపా నాయక్, లూనావత్ విజయ్ నాయక్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని డాక్టర్ వీరన్న నాయక్ స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. డాక్టర్ డి. వీరన్న నాయక్ నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన సేవలు పార్టీకి, ప్రజలకు మరింత ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**- బండమీదిగూడెం సర్పంచ్ అన్నెబోయిన పుష్ప సుధాకర్**






**శాలిగౌరారం, ఏప్రిల్ 9,(సామాజిక తెలంగాణ):-**
గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు బండ మీది గూడెం సర్పంచ్ అన్నెబోయిన పుష్ప సుధాకర్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాలిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బండ మీది గూడెం రైతులు గ్రామస్తులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.గ్రామం లో వీధిలైట్లు లేనిచోట కొత్తవి అమర్చడం,ట్రాన్స్ పార్మర్ల వద్దకు వెళ్లే లూజ్ లైన్ల ను రిపేర్ చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల తో పాటు ఇలాంటి సమస్యలు ఉన్న ఎల్లప్పుడు కూడా కార్యదర్శికి,మాకు తెలియజేస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్,ఉప సర్పంచ్ కప్పల పవిత్ర లింగయ్య,వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోశాధికారిగా గార్లపాటి వెంకట్ రెడ్డికి అభినందనల వెల్లువ


**-. కాంగ్రెస్ కీలక పదవికి గార్లపాటి వెంకట్ రెడ్డి... కార్యకర్తల్లో హర్షం**
**- గార్లపాటి వెంకట్ రెడ్డిని ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ శ్రేణులు**



**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 9 సామాజిక తెలంగాణ):**
మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంలో కురవి మండలం గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన గార్లపాటి వెంకట్ రెడ్డికి జిల్లా కోశాధికారి బాధ్యతలు దక్కడంపై స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ జెండాను ఎగరవేయడంలో విశేష పాత్ర పోషించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందనలు తెలిపారు. గార్లపాటి వెంకట్ రెడ్డి రాజకీయ ప్రయాణం పదవుల కోసం కాదు, పార్టీ బలోపేతం కోసం సాగిందని ఆయనకు సమీపంగా పనిచేసిన నాయకులు గుర్తుచేశారు. గ్రామంలో పార్టీకి అండగా నిలుస్తూ, సాధారణ కార్యకర్తల సమస్యలను వినడం, వారిని ప్రోత్సహించడం, కార్యక్రమాలకు చైతన్యం నింపడం, పార్టీ నిర్ణయాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం వంటి అంశాల్లో ఆయన ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఎన్నో సందర్భాల్లో కార్యకర్తలకు ధైర్యం చెప్పి, సమన్వయం చేస్తూ, పార్టీకి ఒక బలమైన కేడర్‌ను నిర్మించడంలో ఆయన పాత్ర కీలకమైందని కొనియాడారు. ప్రత్యేకంగా ఎన్నికల సమయంలో, గ్రామాల వారీగా పార్టీ శక్తిని సమీకరించడం, యువతను కాంగ్రెస్ వైపు మళ్లించడం, సీనియర్ నాయకత్వం మరియు స్థానిక శ్రేణుల మధ్య సమన్వయ వంతెనగా నిలవడం గార్లపాటి వెంకట్ రెడ్డి నాయకత్వానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకంటే పార్టీ ప్రయోజనాలను ముందుంచే నిస్వార్థ నాయకుడిగా, అందరినీ కలుపుకొని నడిచే స్వభావం కలిగిన వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉందన్నారు. అదేవిధంగా సామాజిక కార్యక్రమాల్లోనూ గార్లపాటి వెంకట్ రెడ్డి చురుకుగా పాల్గొంటూ, గ్రామ ప్రజలతో ఆత్మీయ అనుబంధం కొనసాగిస్తున్నారని నాయకులు తెలిపారు. అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలవడం, యువతకు మార్గనిర్దేశం చేయడం, గ్రామాభివృద్ధి అంశాల్లో చొరవ చూపడం ద్వారా ఆయన ప్రజానాయకుడిగా ఎదిగారని అభిప్రాయపడ్డారు. రాజకీయ బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా సమానంగా నిర్వర్తించే నాయకుడిగా ఆయనను స్థానికులు గౌరవిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గార్లపాటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, “ఈ పదవి నాకు వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, నాపై నమ్మకం ఉంచిన ప్రతి కార్యకర్తకు వచ్చిన గౌరవం. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని కలుపుకొని, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పని చేస్తాను” అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు (జి) గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు ఉప్పలయ్య, పంజా యాకయ్య, పంజా నాగేశ్వరావు, భాస్కర్, వెంపటి శ్రీనివాస్, వెంపటి ఈశ్వర్, జనుగోజు అరవింద్, బట్టు శివ, గుడ్లపల్లి యాదగిరి, జాగిల్ల కృష్ణ, కందిపాటి బాలకృష్ణ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ ధర్మ దీక్షకు సంపూర్ణ మద్దతు

**-బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు**
**~~-డా. దాసరి అజయ్ కుమార్ యాదవ్~~**



**బషీర్ బాగ్, ఏప్రిల్ 09 (సామాజిక తెలంగాణ):**
బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 11 తేదీన మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయంలో పూలే భవన్ లో బీసీల ప్రధాన డిమాండ్లపై రామచంద్ర యాదవ్ చేస్తున్న బీసీ రక్షణ చట్టం అమలు, బీసీలకు1000 ఎకరాల భూమి కేటాయింపు, బీసీ కులాల కార్పొరేషన్ నిధులు,సమగ్ర కుల గణన,విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థలు చట్టసభల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలని చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు బీసీ జన చైతన్య వేదిక సంపూర్ణ మద్దతును ఇస్తుందని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు.బీసీ డిమాండ్లపై రామచంద్ర యాదవ్ చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షకు బీసీ సంఘాలు, బీసీ కులాల ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాలని అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

# సీ ఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం :భూపతి అంజయ్య మాజీ వైస్ ఎంపీపీ



**శాలిగౌరారం, ఏప్రిల్ 9, (సామాజిక తెలంగాణ):-**
సీ ఎం సహాయ నిధి పేద ప్రజలకు వరమని శాలిగౌరారం మాజీ వైస్ ఎంపీపీ,అడ్లూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భూపతి అంజయ్య అన్నారు.మండల పరిధి లోని అడ్లూరు గ్రామానికి చెందిన వరికుప్పల లక్ష్మమ్మ కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో సీ ఎం సహాయ నిధి నుండి మంజూరైన 16000/రూపాయల చెక్కును మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య బుధవారం అందచేశారు.ఈ కార్యక్రమంలో బోడ విజయ్,నల్గొండ శీను,నిమ్మల కృష్ణయ్య,గరిగంటి శంకర్,బండారు హనుమంతు, బోడ సైదులు,మిర్యాల

# చట్టపరిధిలో ప్రజా సమస్యలపై పోరాటం



**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని తన నివాసంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీలో 40 సంవత్సరాలుగా అజ్ఞాతంలో కొనసాగి, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్‌లో భాగంగా తాను బలగాలకు అరెస్టయ్యానని తెలిపారు. అనంతరం జనజీవన స్రవంతిలోకి వచ్చిన తమలాంటి నాయకులందరం రాజకీయ పార్టీలకు అతీతంగా, దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై చట్టపరిధిలో నిరంతర పోరాటం సాగించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# ముద్దసాని దామోదర్ రెడ్డి కాంస్య విగ్రహా ఆవిష్కరణ




**(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ ప్రతినిధి)ఏప్రిల్-9**
మాజీ మంత్రి,దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి గారి 14వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సదాశివపల్లి సర్కిల్ వద్ద ముద్దసాని దామోదర్ రెడ్డి గారి కాంస్య విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ కన్వెన్షన్ లో జరిగిన సంస్మరణ సభలో ప్రసంగించిన టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రదాత ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు,కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్,ముద్దసాని సోదరులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ముద్దసాని పురుషోత్తం రావు,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ లో 22 సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్





**ఆర్మూర్,ఏప్రిల్ 09 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలోని భక్త ఆంజనేయ మందిరం యందు 22 సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్,గురువారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడము ఎంతో సంతోషమని ఒక్క సీసీ కెమెరా అనేది 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాల ద్వారా పట్టణంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని,సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని,నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.అలాగే ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని వివరించారు.ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు.పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు ప్రజలు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్, కౌన్సిలర్ విజయ్ అగర్వాల్ (దియా),జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్,సీసీ కెమెరాల ఇన్స్టాలేషన్ ప్రవీణ్ చారి కాలనీ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి



**సూర్యాపేట ప్రతినిధి : ఏప్రిల్ 09, (సామాజిక తెలంగాణ)**

విద్యార్థులు తాము అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు.బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల జయ పాఠశాలలో టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కు వీడ్కోలు పలుకుతూ ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు.పరీక్షలు అంటే భయాన్ని వీడనాడాలని పేర్కొన్నారు.తమ పాఠశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఆర్మూర్,ఏప్రిల్ 09 (సామాజిక తెలంగాణ):** ఆలూరు మండల రైతు వేదికలో ఆలూరు మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులపంపిణీ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.37కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ 3చెక్కులను గురువారం పంపిణి చేశారు.అనంతరం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ గుత్ప నుండి ఆలూరు కి డబుల్ లైన్ రోడ్డు, కల్లెడ నుండి ఆలూరు కి ఆలూరు,గుత్ప కు డబుల్ లైన్ రోడ్లు మంజూరు చేయించడం జరిగింది అని అన్నారు.ఆలూరు గ్రామం కు బైపాస్ రోడ్డు అవసరమని గ్రామస్తులందరి నిర్ణయంతో ఏకాభిప్రాయంతో రోడ్డుకు చొరవ చూపాలని అన్నారు. అవసరం మేరకు నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు.ఆలూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి మండల ప్రజలు సహకరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆలూరు మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సూర శ్రీకాంత్,కల్లెడ సర్పంచ్ సుస్మిత,మచ్చర్ల సర్పంచ్ కట్ట నర్సయ్య,హరీష్,మల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ మందిరానికి విరాళం అందజేసిన ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్..



**ఆర్మూర్,ఏప్రిల్ 09 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీరామ కాలనీలో గల ఈఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో బాల్కొండ గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తులు ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.బాల్కొండ గ్రామపంచాయతీ పరిధిలోని పద్మశాలి కులబంధువులు నిర్మించబోయే మార్కండేయ మందిరానికి ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ తనవంతుగా విరాళం అందజేశారు.

# రామారావు పేట లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం.

**-భద్రత అవగాహన కల్పించిన పోలీస్ అధికారులు.**

**-సరైన పత్రాలు లేని 66 ద్విచక్ర వాహనాలు 3 ఆటోలు స్వాధీనం.**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9, (సామాజిక తెలంగాణ),:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జైపూర్ మండల్ రామారావు పేట గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో జైపూర్ సి ఐ నవీన్, ఎస్ ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం,భద్రత అవగాహనతో పాటు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, గ్రామ ప్రజలకు భద్రత పై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా సీ ఐ నవీన్ మాట్లాడుతూ ఆస్తి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ మోసాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా అపరిచితులపై అప్రమత్తంగా ఉండడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. గ్రామంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించగా, సరైన పత్రాలు లేని 66 ద్విచక్ర వాహనాలు మరియు 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన పత్రాలు కలిగి ఉండాలని, లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, పోలీసులతో సహకరించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అయిజలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**- ఎమ్మెల్యే విజయుడు, మున్సిపల్ చైర్మన్,**

**- అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్**



**సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 09:** జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సబ్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ , మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డెప్ప గారితో కలిసి ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ అడుగు వేసింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ దళారుల మోసాలకు రైతులు తాము పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిం ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే రైతులు తమ పంటను విక్రయించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. "రైతు బాగుంటేనే ఊరు, రాష్ట్రం బాగుంటుంది" ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులందరూ ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డెప్ప , వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, మార్కెటింగ్ అధికారులు, సింగిల్ విండో చైర్మన్, పార్టీ నాయకులు మరియు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న సర్పంచ్ మమత నవీన్



**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పేదలకు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న సర్పంచ్ మమతా నవీన్ అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు పేదల పాలిట వరం ల ఉందన్నారు అలాగే ఎల్లంపల్లి గ్రామానికి 15 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం పట్ల మంత్రి దామోదర రాజనరసింహ కీ కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వాన్ని పేదలుకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దని, పదేళ్ల పాలనలో ఒక ఇల్లు రాలేదు సర్పంచ్ మమత నవీన్ తెలిపారు, ఎల్లంపల్లిలో,లబ్ది దారులు కోచ్చరి లక్ష్మి సంతోషం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ మమతా నవీన్ సెక్రెటరీ, సత్యం అధ్యక్షులు శివ శంకర్, ఏ ఎం సి డైరెక్టర్ రాజేష్, గౌడ్,వార్డ్ మెంబర్ సుభాష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కిష్టయ్య, సాయిబాబా, సాయిలు, తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మోనికనిగూడెం సర్పంచ్ - ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికి శ్రీకారం



**సామాజిక తెలంగాణ: గుర్రంపోడు మండలం,**

పెదవాయి గూడెం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ బొడ్డుపల్లి రాజు సర్పంచ్ ఆదర్శంగా నిలిచారు. ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం చేపడతానని అప్పట్లో ఇచ్చిన మాట ప్రకారం, ఈరోజు అధికారికంగా గుడి పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ, భక్తి భావంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా, కార్యరూపం దాల్చించడం ద్వారా సర్పంచ్ తన నిబద్ధతను చాటుకున్నార ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు కలిసి సర్పంచ్‌ను అభినందిస్తూ, గుడి నిర్మాణం త్వరగా పూర్తవ్వాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి మంచి కార్యక్రమాలు కొనసాగాలని ప్రజలు కోరుతున్నారు.

# గురుకుల పాఠశాలను అయిజలోనే కొనసాగించాలని ఎమ్మెల్యే విజయుడు గారికి వినత పత్రాన్ని అందజేసిన :

**-అయిజ ఎమ్మార్పీఎస్ మాదిగ రాజు,**



**సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 09:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండల కేంద్రంలో స్థానిక విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అయిజ పట్టణానికి మంజూరైన ప్రభుత్వ గురుకుల పాఠశాలను తిరిగి అయిజ లోనే ఏర్పాటు చేయాలని కోరుతూ అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రస్తుతం ఈ పాఠశాలను అయిజ నుండి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎర్రవల్లికి తరలించడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యా సంవత్సరం (2026-27): వచ్చే విద్యా సంవత్సరం నాటికైనా పాఠశాలను తిరిగి అయిజ పట్టణానికి తీసుకురావాలని ప్రతినిధులు కోరారు. మున్సిపల్ చైర్మన్ సి.ఎం. సురేష్ గారి తో కలిసి అయిజ రాజు మాదిగ , ఆయన బృందం ఈ వినతి పత్రాన్ని అందజేసి, సమస్య తీవ్రతను ఎమ్మెల్యేకి వివరించారు.అయిజ విద్యార్థుల సౌకర్యార్థం మంజూరైన పాఠశాల వేరే ప్రాంతానికి తరలిపోవడం వల్ల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరమవుతోంది. తక్షణమే స్పందించి దీనిని తిరిగి ఐజకు తీసుకురావాలనిఅయిజ ఎమ్మార్పీఎస్ రాజు అన్నారు.

# బడి గుడి తో సమానం, గ్రామస్తులందరూ
# కలిసి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

## ఈనెల 11న జ్యోతిరావు పూలే జయంతి 14వ తేదీ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయండి

**- బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ ఏప్రిల్ 09

ఈనెల 11వ తేదీన జ్యోతిరావు పూలే జయంతి 14వ తేదీన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు గురువారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో రాష్ట్ర సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి నరసయ్యతో కలిసి మాట్లాడుతూ... మహా మేధావి విద్యావేత్త రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ ఒక సందర్భంలో జ్యోతిరావు పూలే తనకు గురుతుల్యులు లాంటి వారని సంబోధించారని అంబేద్కర్ లాంటి మేధావికి గురువుగా బాసిల్లిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడల ఘనంగా నిర్వహించాలని బీసీ ఉద్యమాలను ఐక్యం చేసి జనగణ లో కుల గణన సాధించాలన్నా, రాష్ట్ర ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టుల్లో జనాభా దాబాషా ప్రకారం బీసీలకు వాటా దక్కాలన్నా, ప్రభుత్వ కాంట్రాక్టు లలో కూడా బీసీలకు తగు ప్రాతినిధ్యం ఇవ్వాలనే డిమాండ్స్ నెరవేరాలంటే బీసీలు ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని అందుకు ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జన్మ దినోత్సవం సందర్భంగా బీసీల అంతా ప్రతిన బూని ఐక్య ఉద్యమాలు నిర్మించేందుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు అలాగే రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మ దినోత్సవాన్ని ఏప్రిల్ 14 వ తేదీ బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రతి ఒక్కరికి అంబేద్కర్ మహాశయుడు ఇచ్చిన ఓటు అనే ఆయుధాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ప్రజలకు వివరించాలని ఓటర్లను చైతన్య పరిచి ఓటు విలువను వారికి తెలియజేసి మేధావులను త్యాగ పురుషలను సేవా భావం కలవారిని ఎన్నుకునే విధంగా ఓటర్లను చైతన్యశీచేసి బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం అంకితం కావాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రావాలి

**సమూల మార్పులు తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి గారు చాలా బాగా విద్యావ్యవస్థ మీద ఫోకస్ చేస్తున్నాడు**

**ప్రపంచంలో అత్యున్నత స్థాయికి వెళ్లిన వారందరూ ప్రభుత్వ బడుల్లో విద్యను అభ్యసించిన వారే ....**

**ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**








సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ డివిజన్ న్యూస్, ఏప్రిల్ 9

బడి గుడి తో సమానమని ప్రతి గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు... మునుగోడు మండలం పులిపలుపుల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తున్నానన్నారు... గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో చదివి 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15 వేలు, 10 వేలు, 7500 రూపాయల ప్రోత్సాహకం అందించమని... ఈ విద్యా సంవత్సరానికి ఈ ప్రోత్సాహకాన్ని పెంచుతున్నామని అన్నారు... ఈసారి పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి 25 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందదని... సమూల మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చాలా బాగా విద్య వ్యవస్థ పైన ఫోకస్ చేస్తున్నాడన్నారు... ప్రపంచంలో దేశంలో రాష్ట్రంలో అత్యున్నత స్థాయికి వెళ్ళినవారందరు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వాళ్లేనని... ప్రభుత్వ పాఠశాలలో చదువు గొప్పగా ఉంటుందని తన అభిప్రాయాన్ని చెప్పారు.. మనం మన కుటుంబం గురించి ఎంత ఆలోచిస్తామో సమాజంలో ఉన్న పేద వాళ్ళ గురించి గ్రామం గురించి ప్రాంతం గురించి ఆలోచించినప్పుడే ప్రభుత్వ బడులు ప్రాంతం అభివృద్ధి చెందుతాయని,. మా అమ్మ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద నేను బ్రతికున్నంత వరకు పేదలకు ఆర్థిక సహాయం చేస్తానన్నారు. వైయస్సార్ గారితో కొట్లాడి ఉదయ సముద్రం ప్రాజెక్టు తీసుకువచ్చిందే కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు పెండింగ్లో ఉన్న పది శాతం పనులను టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో పూర్తి చేయలేదు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు కొట్లాడి మరి తీసుకొచ్చింది ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు అని, 90 శాతం పూర్తయిన ఆ ప్రాజెక్టును కావాలని 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ పక్కన పెట్టిందని, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మిగిలిన 10 శాతం పనులని పూర్తి చేసి భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని తీసుకొచ్చి పంపులను ఓపెన్ చేశామని గుర్తు చేశారు... డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని రెండు లక్షల ఎకరాల ఆయకట్టుకు ఎక్కడినుండి నీటిని తీసుకురావాలో అనే అంశాన్ని వదిలిపెట్టి కేవలం కమిషన్ల కోసమే టిఆర్ఎస్ పార్టీ రిజర్వాయర్ లు కట్టి వదిలిపెడితే.. మా ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ఏదుల రిజర్వాయర్ నుండి నీటిని తరలించడానికి 1800 కోట్ల రూపాయలను మంజూరు చేయించానని ఆ పనులు మొదలయ్యాయని అన్నారు.. బ్రాహ్మణ విలన్ లో ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని గ్రామాలకు శాశ్వతంగా సాగునీరు తాగునీరు అందించడానికి భూసేకరణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిస్వార్థంగా నిజాయితీగా పనిచేస్తున్న మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిస్వార్థంగా నిజాయితీగా పని చేస్తున్నానని.. ఇటీవల కొంతమంది తమ స్థాయికి మించి మాట్లాడుతున్నారని రాజకీయాల్లో ఉన్నప్పుడు రాజకీయాలు మాట్లాడుకోవాలి రాజకీయాలు లేనప్పుడు అభివృద్ధి మీదనే దృష్టి పెట్టాలని అన్నారు... మునుగోడు నియోజకవర్గం లో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు 31 సబ్ స్టేషన్లు నిర్మాణం అయితే... మా ప్రజా ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాలలోనే 24 సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని . ప్రస్తుతానికి 132 కెవి సబ్ స్టేషన్ లు మూడు ఉండగా.. మరో మూడు 132 కెవి సబ్ స్టేషన్లు మంజూరు చేయించాను అన్నారు. రాబోయే 25 30 సంవత్సరాలను దృష్టిలో పెట్టుకొని మునుగోడు నియోజకవర్గంలో లోవో ల్టెజి సమస్య లేకుండా చూడడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భూత్పూర్ నుండి కొత్తపల్లి గ్రామానికి 1 కోటి యాభై లక్షలతో నిర్మించతలపెట్టిన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన - రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి





మక్తల్ ఏప్రిల్ 09 (సామాజిక తెలంగాణ)

నారాయణపేట జిల్లా మక్తల్ మండలం భూత్పూర్ గ్రామం నుండి కొత్తపల్లి గ్రామానికి కోటి యాభై లక్షల రూపాయలతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రేపటినుండి బ్రిడ్జి పనులు ప్రారంభించడం జరుగుతుందని అతి త్వరలో వంతెన ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు నాపై నమ్మకంతో నన్ను గెలిపించుకున్న ఈ ఊరి కోసం చాలా శ్రద్ధ తీసుకుంటున్నానని భూత్పూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించడానికి చాలా కష్టపడ్డానని తెలిపారు ముంపు గ్రామంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు త్వరలోనే భూత్పూర్ నేరడుగం గ్రామాలను తరలించి ప్రజలు సంతోషంగా జీవించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మంత్రి వెల్లడించారు కార్యక్రమంలో భూత్పూర్ గ్రామ సర్పంచ్ సంగీత కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ కుమార్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాకులవరం గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో
# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా ముందున్న లక్ష్యం










జోగులాంబ గద్వాల జిల్లా(సామాజిక తెలంగాణ దినపత్రిక ) ,ఏప్రిల్ 09 :

గద్వాల మండలం కాకులవరం గ్రామ బండారి జయరాముడు పాత్రికేయలతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో కాకులవరం గ్రామాన్ని రాష్ట్రస్థాయిలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఇప్పటివరకు స్వంత ఖర్చులతో విద్యుత్ స్తంభాలకు ప్రత్యేకంగా ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు అందించేందుకు బోరు మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నో సంవత్సరాల కాలం నుండి పాఠశాల ముందు వర్షం వచ్చిన సమయంలో నీరు ఆగిపోవడం వల్ల విద్యార్థులు తరగతి గదిలోకి వెళ్లేందుకు చాలా ఇబ్బందిగా ఉండేదని అందుకు విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మొరం వేయించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మండల ప్రాథమిక పాఠశాల ప్రక్కన డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామానికి చెందిన ఓ విలేఖరి,అదేవిధంగా మిగతా గ్రామాల విలేకరులు బ్లాక్ మెయిల్ చేస్తూ అభివృద్ధికి అడ్డుపడడం సరికాదని అన్నారు.గ్రామ శివారులోని ఓ చెరువు నుండి పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాలకు మట్టిని తీసుకొస్తున్న సమయంలో ఇబ్బందులు పెట్టడం సరికాదని అన్నారు.మొరాన్ని నా స్వంత ఇంటికి తీసుకెళ్లడం లేదని గ్రామ అభివృద్ధికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. విలేఖర్లు ఎన్ని అడ్డంకులు సృష్టించిన కానీ అభివృద్ధి విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తే లేదని అన్నారు.పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తున్న సర్పంచ్ జయరాముడు పనితీరు పట్ల ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతానికి గ్రామ అభివృద్ధికి నిధుల కొరత ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గ్రామ పంచాయతీకి నిధులు విడుదల చేయాలని మీడియా ద్వారా కోరారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని విద్య వైద్యం అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి. రాంచందర్,సాకలి తిమ్మప్ప,దౌలు,వెంకటన్న,అశోక్ కుమార్ రెడ్డి,హరిజన వెంకటన్న,బండారి అంజనేయులు,గాలి రాముడు రంగస్వామి నాయుడు,పప్పు కృష్ణ, గొల్ల సూరన్న,బోయ నారాయణ పాల్గొన్నారు .

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభము

సూర్యాపేట: ఏప్రిల్ 09, (సామాజిక తెలంగాణ) పెన్ పహాడ్ మండలంలోని ధర్మపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి గారు మాట్లాడుతూ సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. తేమ 17 శాతం ఉండాలని, బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, సూర్యాపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్, మండల కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి, భూక్య సందీప్ రాథోడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సుంకరి సుజాత, సంఘ బంధం అధ్యక్షురాలు దొంగరి రేణుక, బుక్ కీపర్ నెమ్మది సునీత, ఎపియం అంజయ్య, వెలుగు సీసీ పద్మ, కోశాధికారి బొల్లికొండ కవిత, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లికొండ మనోహర్, మాజీ ఉప సర్పంచ్ కోకా హుస్సేన్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు పెద్ద వెంకన్న, మాజీ సర్పంచ్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ఆర్టీజెన్లు.




మంచిర్యాల ఏప్రిల్ 9: (సామాజిక తెలంగాణ): విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టీజెన్లు మరియు అనుమ్యాన్లు, పీస్ రేట్ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం రెండో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా హైటెక్ సిటీ ఆఫీసు వద్ద మరియు పాత మంచిర్యాల్ లోని ట్రాన్స్కో సర్కిల్ ఆఫీస్ వద్ద ఆర్టిజెన్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు సత్యనారాయణ,పవన్, శ్రీకాంత్లు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇవ్వాలని విద్యార్హతను బట్టి వారికి వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేగాక చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న అను మ్యాన్లు ,పిసిరేట్ కార్మికులకు వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తూ రాత్రింబవళ్ళు కష్టపడుతూ సంస్థ అభివృద్ధి కోసం పని చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి వారి వేతనాలు పెంచాలని కోరారు. 24 గంటల పాటు పనిచేస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న కార్మికులు తమ జీవితాల్లో వెలుగు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పు ఈ ప్రభుత్వమైనా చక్కదిద్దాలని ఆర్టిజన్ల జీవితాలు వెలుగు నింపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్లు తదితరులు,పాల్గొన్నారు.

## ఏదుల మండలం గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ కి వ్యతిరేఖంగా ధర్నా

**-చేస్తున్న రైతులతో దీక్ష విరమిపజేయించిన మాజీ మంత్రి హరీష్ రావు...**



సామాజిక తెలంగాణ వనపర్తి నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి.
మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్..
రాజకీయాల కోసం చేస్తున్న దీక్ష కాదు...
ఒకరు దత్తత అన్నాడు...ఒకాయన వలసల జిల్లా చేశాడు...
అరవై ఏండ్లల్లో మీరు కట్టిన రిజర్వాయర్ లు 25..
తొమ్మిది ఏండ్లల్లో అరవై ఐదు టీ ఏం సి ల రిజర్వాయర్ లు నిర్మించాం..పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ మేజర్ పార్ట్ మేము పూర్తి చేసినం...మిగిలిపోయిన చిన్న చిన్న పనులు పూర్తి చేయడం చేత కావడం లేదు..మూడు సీజన్ లు పోయినవి... యాభై టీ ఏం సి లు నిలుపుకునే అవకాశం ఉండేది.అన్ని నీళ్ళు మన రిజర్వాయర్ లలో ఉంటే మన పాలమూరు ఎట్లా ఉండేది..అనేక కేసులు వేసి ప్రాజెక్ట్ పనులకు అడ్డుకట్ట వేశారు. నల్లమల పులి కాదు..పిల్లి అది...కాలువ చేయడం చేతకావడం లేదు..కే ఎల్ ఐ లో వనపర్తి నియోజకవర్గం లేదు...నిరంజన్ రెడ్డి గారు ఒప్పించి వనపర్తికి నీళ్ళు ఇప్పించారు.
గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ను బీ ఆర్ఎస్ ప్రతిపాదించింది.
గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ అవసరం లేదని... ఏదుల నుండి నీళ్ళు పారుతాయని ఆనాడే చెప్పినం..మీ కమిషన్ ల కక్కుర్తి కోసం ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయొద్దు..పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను జూరాల కాడ కట్టేది ఉండే అంటున్నారు..బుద్ధి వున్న ఎవరైన అది కరెక్ట్ అంటారా..జూరాల ఆయకట్టు క్రాప్ హాలిడే..కల్వకుర్తి లిఫ్ట్ ఇప్పటికీ నడుస్తుంది..కాలువల్లో నీళ్ళు పోతున్నాయి..
శ్రీశైలంలో రోజుకి రెండు టీ ఏం సి లు గుంజుతం అని డిజైన్ చేశారు..
బీఆర్ఎస్ పాలమూరు జిల్లా ను అద్భుతంగా ప్రగతిపథంలో నడిపింది.
రెండున్నర ఏండ్లలో పదివేల ఎకరాలకు నీళ్ళు ఇచ్చినవా
వలసలు వాపస్ అని బీఆర్ఎస్ హయాంలో వార్తలు రాసారు..
పాలమూరు పచ్చని రంగు వేసుకున్నదని పేపర్లో హెడ్డింగ్ లు వచ్చాయి..కేరళలో కు వెళ్లి ఆరు గ్యారెంటీ లు అమలు చేశామని అబద్ధాలు చెప్తున్నారు...ఇక్కడ ఏం చేయలేదు గానీ..కేరళ వెళ్ళి అన్ని చేసేసాం అని మాటలు చెప్తున్నాడు..నాలుగు రైతుబంధులు ఎగ్గొట్టాడు...
ఒక్కసారి మాత్రమే పూర్తిగా ఇచ్చాడు..వనపర్తి లో ఏ ఊరికి అయినా వెళ్దాం... రుణమాఫీ వంద శాతం పూర్తయితే నేను రాజీనామా చేస్తాను..
కాకపోతే నువ్వు కూడా చేయాలి..వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తామని సంతకం వేసి ఇచ్చారు...రెండున్నర ఏండ్లు అయితే...ఇంకా ఆరు గ్యారెంటీ లు అమలు చేయవాప్రభుత్వం తో పోరాడుతాం... మీ భూములు కాపాడుతాం..
ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తాం..
మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కామెంట్స్..
రెండున్నర ఏండ్లుగా మోటర్ లు ఆన్ చేయడం లేదు..
వట్టేంలో పంపు లు మునిగితే ఒక్కసారి కూడా అటు వైపు చూడలేదు..
ఎస్ ఎల్ బీసీ లో మృతదేహాలను తీయలేకపోయారు..
కాంట్రాక్టర్ లను బతికించడానికి గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేస్తాం అంటున్నారు..పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కావాలనే పెండింగ్ పెట్టారు..యూరియా బస్తాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు.....బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కామెంట్స్ ..మేడిగడ్డ బ్యారేజి కుంగిపోలేదు...కూల్చివేశారు అని ప్రసంగించి విమర్శించారు.

## మాకుల క్షేత్ర భావసంగ్ బావా మ్యారామ గుడి భూమి దాతలను కలిసిన లంబాడీ ఐక్య వేదిక ప్రతినిధులు



సామాజిక తెలంగాణ మరిపెడ మండలం ,మాకుల తండ :-ఎప్రిల్ 9. గౌరవ మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రామ సహాయం సురేందర్ రెడ్డి ని మాకుల క్షేత్రం లో లంబాడీల అస్తిత్వాన్ని పద్ధతి ప్రకారం విస్మరిస్తున్న విషయాలను విన్నవించడం కోసం లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త రమేష్ నాయక్ ఆధ్వర్యం లో కలిసి వివరించడం కోసం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు, భావసంగ్ బావా మనవడు మాలోత్ నెహ్రూ నాయక్ ని ఆదివారం 5 వ తారీకున సంప్రదించగా రామ సాహయం సురేందర్ రెడ్డి ని కల్పిస్తాను అని మాట ఇవ్వడం జరిగింది. నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో ఈ టలో వారి నివాసం కు వెళ్లి అక్కడ జరుగుతున్న విషయాలను తెలియ చేయడం జరిగింది. స్వయాన మా బాబాయి దామోదర్ రెడ్డి మామిడి తోటలో ఆ రోజు బలపాల లో ఉన్న భావసంగ్ మహారాజ్ గామణ అన్నదమ్ముల చేతుల మీదుగా అలాగే మాకుల తండా పెద్ద మనుషుల ఆధ్వర్యం లో అక్కడ గుడి స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు అలాగే ఇవ్వాళ దేవాలయం ఆస్తిగా ఉన్న పొలం ను దూప దీప నైవేద్య ఖర్చుల కింద దేవాలయం కు ఇవ్వడం జరిగింది అని తెలియ చేశారు, గుడి ఆవరణలో దరిదాపు 2 ఎకరాల భూమి వారి కుటుంబం వారు ఇచ్చిన విషయాలను కూడా గుర్తుంచేస్తూ ఇక్కడ వచ్చే వారు అందరూ లంబాడీలు అని వారు భావసంగ్ బావా పేరు మీద ఇక్కడే దర్శించు కుంటారు .అని అలాగే పక్కనే ఉన్న మ్యారామ భవానీ కు మొక్కుల రూపం లో యేట పోతులను సమర్పిస్తారు. అని అలాగే భావసంగ్ మహారాజ్ పేరు మీద కోడె దూడలను కూడా సమర్పిస్తారు అని తెలియచేశారు. మాకుల క్షేత్రం లో లంబాడీల విడదీయరాని బంధం ఉంది .అని దానికి ప్రత్యక్ష సాక్షి నేను అని నా చిన్న తనం లో మా బండ్లు, మాలోత్ తండా బండ్లు, అలాగే సొమ్ల తండా బండ్లు పోటీగా తిరిగే విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో వారి ఇల్లు కూడా ఉండేది అని వారు గుర్తు చేశారు. కావున అందరూ కలిసి ఉండే లాగ ఎవరి మనోభావాలు దెబ్బ తీయకుండా పరిష్కారం దిశగా పేర్లు వ్రాయిస్తాను అని తెలియ చేశారు. మలోత్ నెహ్రూ నాయక్ ను ఉద్దేశించి వారి తాత ను వారి కి ఎవరు దూరం చేయలేరు. అని చెప్పడం చాలా సంతోషించ దగిన విషయం గా చెప్పారు. ఈ కార్యక్రమానికి లంబాడీల ఐక్య వేదిక ఉద్యోగ విభాగ రాష్ట్ర కార్య దర్శి ధారావత్ రమేష్ నాయక్, అలాగే గ్రేటర్ హైదరాబాద్ కార్య దర్శి ఇస్లావత్ రవి నాయక్ లు పాల్గొన్నారు.

## నకిరేకల్ పట్టణంలో అంగన్వాడీ టీచర్లకు మరియు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం

**-ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.**





నకిరేకల్ ఏప్రిల్ 19 సామాజిక తెలంగాణ దినపత్రిక నకిరేకల్
నియోజకవర్గం పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడి టీచర్లకు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:
రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు, బాలల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుదన్నారు..
- అంగన్వాడీ సిబ్బంది గ్రామీణ స్థాయిలో పిల్లల పోషణ, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారనీ..
- సూపర్వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లకు అందించిన మొబైల్ ఫోన్లు వారి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి దోహదపడతాయనీ.- పిల్లలకు పంపిణీ చేసిన యూనిఫార్మ్ లు వారి విద్యాపై ఆసక్తిని పెంచుతాయనీ...
- అంగన్వాడీ లను మరింత గొప్పగా తీర్చిదిద్దటానికి నా వంతు సహకారం ఉంటుందని
-ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పహాడీషరీఫ్ పాత పోలీస్ స్టేషన్ పరిశీలన

తుక్కుగూడ, ఏప్రిల్ 9 శంషాబాద్ జోన్ డీసీపీ వార్షిక తనిఖీలలో భాగంగా పహాడీషరీఫ్ పాత పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంగణం, పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, భవనం చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పరిరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భవనం భద్రత, పరిశుభ్రత, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని



సూచిస్తూ, భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని డీసీపీ స్పష్టం చేశారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com